వాయిస్ టుడే
www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com
జనగాత్రం - మననేత్రం
Follow
పేజీలు 10
శుక్రవారం, డిసెంబర్ 15, 2023
HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## అదనపు ఏజీగా టి.రజనీకాంత్‌రెడ్డి



**హైదరాబాద్:** తెలంగాణ ప్రభుత్వ అదనపు అడ్వకేట్ జనరల్(ఏజీ)గా తేరా రజనీకాంత్‌రెడ్డిని ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు న్యాయశాఖ కార్యదర్శి ఆర్.తిరుపతి గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. రజనీకాంత్‌రెడ్డి గతంలో కాంగ్రెస్ పార్టీ తరపున పలు కేసులను వాదించడంతోపాటు రేవంత్‌రెడ్డి వ్యక్తిగత కేసులపై వాదనలు వినిపించారు. తేరా రజనీకాంత్ రెడ్డి వయసు 46 ఏళ్లు. నల్గొండ జిల్లా పెద్దవూర మండలం పిన్నవూర గ్రామానికి చెందిన వారు. 2004లో న్యాయవాద వృత్తిలోకి అడుగుపెట్టారు.

# టీఎస్‌పీఎస్సీ వైఫల్యాలపై హైకోర్టు జడ్జితో విచారణ

**సిట్టింగ్ న్యాయమూర్తిని కేటాయించాలని కోరుతూ లేఖ రాస్తాం**

**పోస్టింగుల్లో పారదర్శకత.. వసతుల గరిష్ఠ వినియోగం**

**సీఎం కాన్వాయ్‌కి కొత్త వాహనాలు అవసరం లేదు**

**ఎయిర్‌పోర్టు మెట్రో అంత ఉపయోగకరం కాదు**

**గత ప్రభుత్వంలో సాగుకు విద్యుత్ ఇచ్చింది రోజూ 10 గంటల్లోపే**

**ఇష్టాగోష్ఠిలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి**



**హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్‌లో ప్రశ్నపత్రాల లీకేజీ సహా పోటీ పరీక్షల నిర్వహణలో వైఫల్యాలపై హైకోర్టు సిట్టింగ్ న్యాయమూర్తితో విచారణ చేయించనున్నట్లు ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి తెలిపారు. ఇందుకోసం సిట్టింగ్ జడ్జిని కేటాయించాలని కోరుతూ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానానికి లేఖ రాయనున్నట్లు తెలిపారు. శాసనసభలోని తన కార్యాలయంలో సీఎం గురువారం విలేకరులతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న వివిధ చర్యలను ముఖ్యమంత్రి ఈ సందర్భంగా వివరించారు. ప్రభుత్వంపై ఎలాంటి అదనపు వ్యయం, భారం లేకుండా ఉన్న మౌలిక వసతులనే పూర్తిగా ఉపయోగించుకోనున్నట్లు సీఎం తెలిపారు. తన కాన్వాయ్‌లోని వాహనాలను మార్చడం లేదని ప్రగతిభవన్, అసెంబ్లీ భవనాలను గరిష్ఠంగా ఉపయోగించుకుంటామన్నారు. కాన్వాయ్ కోసం కొత్త వాహనాలను కొనుగోలు చేయవద్దని, అవసరమైతే బుల్లెట్‌ప్రూఫ్ వాహనం రంగు మార్పునకు స్టిక్కరింగ్ చేయించాలని అధికారులకు సూచించినట్లు చెప్పారు. కాన్వాయ్‌లో వాహనాల సంఖ్యను కూడా తగ్గించాలని ఆదేశించినట్లు సీఎం తెలిపారు. గత ప్రభుత్వంలో నియమితులైన కార్పొరేషన్ల ఛైర్మన్లను తొలగించడం పూర్తయిందన్నారు. మిగిలి ఉన్న రెండు కార్పొరేషన్‌ల ఛైర్మన్లను కూడా తొలగించాలని ఆదేశించామని సీఎం వెల్లడించారు. త్వరలోనే బ్యాంకర్లతో ప్రత్యేకంగా సమావేశమవుతామని తెలిపారు.

**ప్రజాభవన్ భవనాలు పూర్తిగా వినియోగం**

గతంలోని సీఎం నివాసం, నేటి ప్రజాభవన్ పరిధిలోని భవనాలను పూర్తిస్థాయిలో ఉపయోగించుకోనున్నట్లు సీఎం తెలిపారు. మాజీ సీఎం - మిగతా 2వ పేజీలో

## హైకోర్టు భవన సముదాయానికి జనవరిలో శంకుస్థాపన

**రాజేంద్రనగర్‌లో 100 ఎకరాల్లో నిర్మాణం**

**హైకోర్టు సీజేతో భేటీ అనంతరం సీఎం ఆదేశం**

**హైదరాబాద్:** హైకోర్టు నూతన భవన సముదాయ శంకుస్థాపనకు ఏర్పాట్లుచేయాలని - 2వ పేజీలో



## 'మహాలక్ష్మి' నిధుల విడుదలపై భట్టి తొలి సంతకం

**బాధ్యతలు స్వీకరించిన ఆరుగురు మంత్రులు**

హైదరాబాద్: కొత్త ప్రభుత్వంలోని ఆరుగురు మంత్రులు గురువారం సచివాలయంలోని తమ ఛాంబర్లలో బాధ్యతలు స్వీకరించారు. ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు ఉదయం 6.30కు, ఆర్థిక, విద్యుత్ శాఖల మంత్రి భట్టివిక్రమార్క ఉదయం 8.21కి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి సీతక్క ఉదయం 8.30 నుంచి 9 గంటల మధ్య, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, రెవెన్యూ, గృహనిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిలు 9 గంటలకు, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి 9.30కు వేద మంత్రోచ్చారణల మధ్య తమ కార్యాలయాల్లో ఆసీనులయ్యారు. ఈ సందర్భంగా పలు దస్త్రాలపై సంతకాలు చేశారు.

**రాజీవ్ ఆరోగ్యశ్రీ సాయం రూ.10 లక్షలకు పెంపు**

డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క కుటుంబ సభ్యులతో కలిసి సచివాలయంలోని తన ఛాంబర్లోకి ప్రవేశించి తొలుత ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆర్థిక, ప్రణాళిక, విద్యుత్ మంత్రిత్వ శాఖల బాధ్యతలు స్వీకరించారు. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు కల్పిస్తున్న ఉచిత బస్సు ప్రయాణానికి సంబంధించి ఆర్టీసీకి రూ.374 కోట్ల రాయితీ విడుదల చేస్తూ తొలి సంతకం చేశారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ సాయం రూ.10 లక్షలకు పెంపు నిర్ణయానికి అనుగుణంగా వైద్య ఆరోగ్య శాఖకు రూ.298 కోట్లు, విద్యుత్ రాయితీకి రూ.996 కోట్ల విడుదల దస్త్రాలపై, సమ్మక్క-సారక్క జాతర ఏర్పాట్లలో భాగంగా వివిధ శాఖలకు రూ.75 కోట్లు మంజూరు సిఫారసు ఫైలుపై సంతకాలు చేశారు. ఆర్థిక శాఖ - మిగతా 2వ పేజీలో


## ఐఏఎస్‌ల చేతుల్లోకి 'పవర్'

**ట్రాన్స్‌కో, జెన్‌కో, రెండు విద్యుత్ పంపిణీ సంస్థల సీఎండీలుగా వారే**

**హైదరాబాద్:** రాష్ట్రంలో కీలకమైన విద్యుత్ సంస్థల పోస్టుల్లో ఐఏఎస్ అధికారులు నియమితులయ్యారు. సరఫరా, ఉత్పత్తి సంస్థలైన ట్రాన్స్‌కో, జెన్‌కోల సీఎండీలతో పాటు జేఎండీ, రెండు విద్యుత్ పంపిణీ సంస్థల సీఎండీ పోస్టులనూ ఐఏఎస్ అధికారులతోనే ప్రభుత్వం భర్తీ చేసింది. దాదాపు తొమ్మిదేళ్ల తర్వాత విద్యుత్ సంస్థలకు ఐఏఎస్ ల నియామకం జరిగింది. ఉమ్మడి రాష్ట్రంలో విద్యుత్ సంస్థలకు ఐఏఎస్ అధికారులే సీఎండీలుగా ఉండేవారు.

**రిజ్వీకి కీలక బాధ్యతలు**

తెలంగాణ ఏర్పడిన తొలినాళ్లలో



1999 బ్యాచ్ ఐఏఎస్ అధికారి సయ్యద్ అలీ ముర్తజా రిజ్వీ ట్రాన్స్‌కో సీఎండీగాను, ఎస్పీడీసీఎల్ సీఎండీగాను పనిచేశారు. అప్పట్లో అధికారులను పరుగులు పెట్టించేవారు. అప్పట్లో సరిగా పనిచేయని ఒక డిస్కం డైరెక్టర్‌ను రిజ్వీ నిలదీయడంతో ఆయన సెలవుపై - మిగతా 2వ పేజీలో



## రేవంత్ మంచి ఫ్రెండ్!

**హాయ్.. మల్లన్న అంటూ పలకరించారు**

**భూవివాదం కేసు కక్ష సాధింపు కాదు**

**మాజీ మంత్రి మల్లారెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు**

**మేడ్చల్/బోయినపల్లి, డిసెంబరు 14:** 'రేవంత్‌రెడ్డి నాకు మంచి ఫ్రెండ్.. ఆయన నన్ను హాయ్ మల్లన్న అని పలకరించారు' అంటూ మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే మల్లారెడ్డి చేసిన వ్యాఖ్యలు ఆసక్తికరంగా మారాయి. గురువారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద కొందరు మీడియా ప్రతినిధులతో ఆయన మాట్లాడారు. వారడిగిన ప్రశ్నలకు సమాధానమిచ్చారు. సీఎం రేవంత్, తనకు మధ్య ఎటువంటి రాజకీయ కక్షలు లేవని, తనపై నమోదైన భూవివాదం కేసు ప్రభుత్వ కక్ష సాధింపు చర్య కానే కాదని వ్యాఖ్యానించారు. అయితే గతంలో రేవంత్‌తో ఢీ అంటే ఢీ అన్న మల్లారెడ్డి మొత్తానికి మెత్తబడినట్లు తెలుస్తోంది. కాగా, తానే భూకబ్జాలకు పాల్పడలేదంటూ మల్లారెడ్డి చెప్పారు. భూకబ్జాకు పాల్పడినట్లు వస్తున్న ఆరోపణలను ఆయన ఖండించారు. బోయినపల్లిలోని తన నివాసంలో మీడియాతో మాట్లాడుతూ.. మూడు చింతలపల్లి కేశవరం భూముల కబ్జాకు సంబంధించి కేసులు నమోదైన విషయం వాస్తవమేనని చెప్పారు. అయితే తనకు భూకబ్జాలు చేయవలసిన అవసరం లేదన్నారు. ఈ కేసులపై కోర్టులకు వెళ్లి తేల్చుకుంటానని వెల్లడించారు.

## నిష్పక్షపాతంగా వ్యవహరిస్తా

**శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్**

**అన్ని పార్టీల మద్దతుతో సభాపతిగా ఏకగ్రీవ ఎన్నిక**

**ప్రకటించిన ప్రొటెం స్పీకర్ అక్బరుద్దీన్ ఒవైసీ**

**సహకరించిన పార్టీలకు ధన్యవాదాలు: సీఎం రేవంత్**

**ప్రసాద్ కుమార్ ప్రస్థానం స్ఫూర్తిదాయకం: కేటీఆర్**

**ఉత్తమ్, కోమటిరెడ్డి, బీజేపీ ఎమ్మెల్యేల ప్రమాణం**

**కేసీఆర్ మినహా.. సభ్యుల ప్రమాణస్వీకారం పూర్తి**




**హైదరాబాద్, డిసెంబరు 14:** తెలంగాణ శాసనసభ స్పీకర్‌గా గడ్డం ప్రసాద్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నాలుగు రోజుల విరామం తర్వాత గురువారం సభ ప్రారంభమైన వెంటనే.. ఎమ్మెల్యేలుగా ఎన్నికై, ఎంపీ పదవులకు రాజీనామా చేసిన కాంగ్రెస్ సభ్యులు, మంత్రులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డితో ప్రొటెం స్పీకర్ అక్బరుద్దీన్ ఒవైసీ ప్రమాణస్వీకారం చేయించారు. అలాగే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కేటీఆర్, పద్మారావు, పాడి కౌశిక్‌రెడ్డి, పల్లా రాజేశ్వర్‌రెడ్డితో ప్రమాణం చేయించారు. అనంతరం.. బీఆర్ఎస్, మజ్లిస్, సీపీఐ మద్దతుతో స్పీకర్‌గా గడ్డం ప్రసాద్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు అక్బరుద్దీన్ అధికారికంగా ప్రకటించారు. వెంటనే.. సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఆయన్ను సభాపతి స్థానం వద్దకు తోడ్కొనివెళ్లి కూర్చోబెట్టారు.

స్పీకర్‌గా ఎన్నికైన గడ్డం ప్రసాద్‌కుమార్‌ను సీఎం రేవంత్ అభినందించారు. నిజాం సర్కార్ ఉన్నప్పుడు వైద్య సమస్యలతో బాధపడే ప్రజలను వికారాబాద్ గుట్ట మీదకు తీసుకెళ్లి వైద్యం అందించేవారని.. అక్కడి గాలి, నేల మంచి వైద్యానికి ఉపయోగపడే ప్రాంతమని.. అలాంటి ప్రాంతం నుంచి వచ్చిన గడ్డం ప్రసాద్ సమాజంలోని రుగ్మతలు, సమస్యల పరిష్కారానికి నాయకత్వం వహిస్తారని ఆశిస్తున్నట్టు తెలిపారు. ఆయన అతి సామాన్య కుటుంబంలో పుట్టి, చిన్నవయస్సులోనే తండ్రిని కోల్పోయారని.. ఎనిమిది మంది సోదరీమణుల మధ్యలో ఒక్కడిగా కుటుంబ బాధ్యతలు స్వీకరించి, వారికి ఏ లోటూ రాకుండా కాపాడుతున్నారని పేర్కొన్నారు. అదేవిధంగా శాసనసభ కుటుంబంలోనూ.. పాలకపక్షం, ప్రతిపక్షం అన్న విభేదాలు లేకుండా అందరినీ సమన్వయం చేస్తారని ఆశిస్తున్నట్టు తెలిపారు. ఎంపీటీసీగా, ఎమ్మెల్యేగా, మంత్రిగా వికారాబాద్ అభివృద్ధికి గడ్డం ప్రసాద్ కృషిచేశారని.. రూ.2200 కోట్లతో జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని కొనియాడారు.

వికారాబాద్ నుంచి వచ్చిన మర్రి చెన్నారెడ్డి దేశ రాజకీయాల్లో క్రియాశీల పాత్ర పోషించారని.. అదే జిల్లా నుంచి వచ్చిన గడ్డం ప్రసాద్ కూడా తన ప్రత్యేకత చాటాలని ఆకాంక్షించారు. ఇక.. గడ్డం ప్రసాద్ గతంలో ఎస్సీ కమిటీ సభ్యుడిగా, చైర్మన్‌గా ఎన్నో సేవలందించారని.. చేనేత శాఖ మంత్రిగా రాష్ట్రంలోని నేత కార్మికుల రుణాలు రద్దు చేయించి, వారికి అండగా నిలిచారని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రశంసించారు. సభలోని ప్రతి సభ్యుడి గౌరవాన్ని, హక్కులను స్పీకర్ కాపాడాలని.. ప్రజల తరపున మాట్లాడే ప్రతి సభ్యుడి గొంతునూ వినిపించే బాధ్యతను ఆయన నిర్వర్తిస్తారని ఆశిస్తున్నట్టు బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ పేర్కొన్నారు. స్పీకర్‌గా గడ్డం ప్రసాద్ పేరును ప్రతిపాదించిన వెంటనే.. తమ పార్టీ అధ్యక్షుడు కేసీఆర్ ఆయన ఏకగ్రీవానికి ఆమోదం తెలిపారన్నారు. "2009లో అసెంబ్లీకి ఎన్నికైనప్పుడు మీతో నేను కూడా ఉన్నాను" అని స్పీకర్‌ను ఉద్దేశించి కేటీఆర్ పాత జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. గడ్డం ప్రసాద్ టెక్స్‌టైల్ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు సిరిసిల్లకు రావాలని ఆహ్వానించగా.. అక్కడికి వచ్చి కార్మికుల సమస్యలను పరిష్కరించారని కొనియాడారు. గతంలో స్పీకర్లుగా చేసిన మధూసూదనాచారి, పోచారం శ్రీనివాస్ రెడ్డి పాటించిన సభా సంప్రదాయాలు, విలువలను గడ్డం ప్రసాద్‌కుమార్ కూడా పరిరక్షిస్తారని ఆశిస్తున్నానని కేటీఆర్ పేర్కొన్నారు. మంత్రులతో పాటు సభలోని ఎమ్మెల్యేలంతా కొత్తగా ఎన్నికైన సభాపతికి అభినందనలు తెలిపారు.

**బీజేపీ ఎమ్మెల్యేల ప్రమాణ స్వీకారం..**

ప్రొటెం స్పీకర్‌గా అక్బరుద్దీన్‌ను - మిగతా 2వ పేజీలో




## ఆర్ఆర్ఆర్‌పై అడుగులు ముందుకు!

**నితిన్ గడ్కరీతో చర్చించిన మంత్రి కోమటిరెడ్డి**

**సీఎం ఆమోదం అనంతరం తదుపరి చర్యలు**

# నిష్పక్షపాతంగా వ్యవహరిస్తా

(మొదటి పేజీ తరువాయి)

నియమించడాన్ని వ్యతిరేకిస్తూ ప్రమాణ స్వీకారానికి దూరంగా ఉన్న ఎనిమిది మంది బీజేపీ ఎమ్మెల్యేలు ఆలేటి మహేశ్వర్ రెడ్డి, ధన్‌పాల్ సూర్యనారాయణ, కాటిపల్లి వెంకట రమణారెడ్డి, పైడి రాకేశ్ రెడ్డి, పాల్వాయి హరీశ్ బాబు, పాయల్ శంకర్, పవార్ రామారావు పటేల్, టి.రాజాసింగ్.. గురువారం బాధ్యతలు స్వీకరించారు. దీంతో కేసీఆర్ మినహా మిగిలిన సభ్యులందరూ ప్రమాణ స్వీకారం చేసినట్లయింది.

**అప్పుడప్పుడు లెఫ్ట్‌కు కూడా చూడుండ్రి**

శాసనసభలో అధికార పక్ష సభ్యులు స్పీకర్‌కు కుడివైపున.. ప్రతిపక్ష ఎమ్మెల్యేలు ఎడమవైపున కూర్చుంటారన్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో.. స్పీకర్‌గా ఎన్నికైన గడ్డం ప్రసాద్ కుమార్‌ను సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి సగౌరవంగా తీసుకుల్లి సభాపతి స్థానంలో కూర్చోబెట్టి శుభాకాంక్షలు తెలిపాక, స్పీకర్ వద్దకు వచ్చిన కేటీఆర్.. “కంగ్రాట్స్ సర్.. అప్పుడప్పుడూ అటు లెఫ్ట్‌కు కూడా చూడుండ్రి.. ఆల్ ది బెస్ట్” అని నవ్వుతూ చెప్పారు. ఆయన మాటలకు సభాపతి కూడా నవ్వుకున్నారు.

# ఐఏఎస్‌ల చేతుల్లోకి ‘పవర్’

(మొదటి పేజీ తరువాయి)

వెళ్లారు. అయితే ఏడాదిలోపే రిజ్వీ బదిలీ అయ్యారు. తెలంగాణలో విద్యుత్ పదవుల్లో పనిచేసిన చివరి ఐఏఎస్ ఆయనే. ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ పట్టభద్రుడు కావడం, గతంలో ట్రాన్స్‌కో, ఎస్పీడీసీఎల్ సీఎండీగా పనిచేసిన అనుభవం ఉన్న దృష్ట్యా రిజ్వీకి కీలక బాధ్యతలు అప్పగించింది. ఇంధన శాఖ కార్యదర్శిగా, ట్రాన్స్‌కో, జెన్‌కో సంస్థలకు సీఎండీగా ప్రభుత్వం నియమించింది. ప్రస్తుతం ఆయన వైద్య ఆరోగ్యశాఖ కార్యదర్శిగా ఉన్నారు. ట్రాన్స్‌కో, జెన్‌కోలకు సుదీర్ఘకాలం సీఎండీగా పనిచేసిన ప్రభాకరరావు ఇటీవల తన పదవులకు రాజీనామా చేసిన విషయం విదితమే.

**ట్రాన్స్‌కో జేఎండీగా సందీప్‌కుమార్ ఝా**

ఐటీ శాఖ సంయుక్త కార్యదర్శి సందీప్‌కుమార్ ఝా (2014వ బ్యాచ్)ను ట్రాన్స్‌కో జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్(జేఎండీ)గా బదిలీ చేసింది. ప్రస్తుతం ఆ పోస్టులో ఐఆర్‌టీఎస్ అధికారి సి.శ్రీనివాస్‌రావు ఉన్నారు. శ్రీనివాస్‌రావు తొలుత డిప్యుటేషన్‌పై ఎస్పీడీసీఎల్ డైరెక్టర్‌గా నియమితులయ్యారు. ఆ తర్వాత ట్రాన్స్‌కో జేఎండీగా నియమించారు. డిప్యుటేషన్ ముగిసిన తర్వాత ఆయనను మాతృ సంస్థ అయిన రైల్వే శాఖకు వెళ్లాలని కేంద్రం ఆదేశించింది. అయితే, రైల్వే శాఖలో వీఆర్‌ఎస్ తీసుకొని... ట్రాన్స్‌కోలోనే జేఎండీగా కొనసాగారు. ఆయనను ప్రభుత్వం తొలగించి సందీప్‌కుమార్ ఝాను నియమించింది. ముషారఫ్ అలీ ఫారుఖీ(2014 బ్యాచ్)ని ఎస్పీడీసీఎల్ సీఎండీగా, కర్నాటి వరుణ్‌రెడ్డి(2019 బ్యాచ్)ని ఎన్పీడీసీఎల్ సీఎండీగా నియమించింది.

# విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

## సీఎం రేవంత్‌రెడ్డికి ఉపాధ్యాయ సంఘాల వినతి

**హైదరాబాద్:** రాష్ట్రంలో ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని సీఎం రేవంత్‌రెడ్డిని పలు ఉపాధ్యాయ సంఘాలు కోరాయి. గురువారం ఎస్‌టీయూటీఎస్, ఆర్‌యూపీపీటీఎస్, ప్రోగ్రెసివ్ మోడల్ స్కూల్ టీచర్స్ అసోసియేషన్(పీఎంటీఏ-టీఎస్), టీఎన్‌ఎస్‌టీఏ తదితర సంఘాల నేతలు సీఎంను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వినతిపత్రాలు సమర్పించారు. జీవో నం.317 ద్వారా స్థానికతను కోల్పోయిన ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని ఎస్‌టీయూటీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.పర్వత్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి జి.సదానందంగౌడ్ విన్నవించారు. వారు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను కూడా కలిసి సమస్యలను వివరించారు. మోడల్ స్కూళ్లను ఉన్నతీకరించాలని పీఎంటీఏ-టీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు టి.జగదీశ్ సీఎంను కోరారు. భాషా పండితుల పోస్టుల ఉన్నతీకరణకు ఉన్న సమస్యలను పరిష్కరించాలని ఆర్‌యూపీపీటీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు సి.జగదీశ్, ప్రధాన కార్యదర్శి ఎస్.నర్సింహులు వినతి చేశారు. స్పౌజ్ ఉపాధ్యాయులకు సంబంధించిన వివక్షను సరిచేయాలని తెలంగాణ నాన్ స్పౌజ్ టీచర్స్ అసోసియేషన్(టీఎన్‌ఎస్‌టీఏ) నేతలు కోరారు.

# నేటినుంచి జీరో టికెట్

## మిధాని డిపో బస్సులో జారీ చేసిన జీరో టికెట్

## ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు జారీ: ఎండీ సజ్జనార్ వెల్లడి

**హైదరాబాద్:** మహాలక్ష్మి పథకం కింద ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు జీరో టికెట్ జారీ ప్రక్రియ శుక్రవారం నుంచి ప్రారంభమవుతోంది. మహిళలకు ఈ నెల 9 మధ్యాహ్నం నుంచి ఉచిత ప్రయాణ వసతి అందుబాటులోకి వచ్చిన విషయం తెలిసిందే. అప్పటి నుంచి మహిళలు బస్సులో ఉచితంగా ప్రయాణిస్తున్నా, వారికి ఎలాంటి టికెట్ జారీ చేయటం లేదు. అయితే ఈ పథకం వల్ల ఆర్టీసీ నష్టపోయే ఆదాయాన్ని ప్రభుత్వం రీయింబర్స్ చేయటం ద్వారా సమకూర్చనుంది. అందువల్ల ప్రతినెలా ఎంతమంది మహిళలు ఉచితంగా ప్రయాణించారు, అందువల్ల ఆర్టీసీ ఎంత ఆదాయాన్ని కోల్పోయింది.. అన్న లెక్కలను ప్రభుత్వానికి అందించాల్సి ఉంది. టికెట్‌పై చార్జీ సున్నా అని చూపించినా, ఆ మహిళ ఎక్కడి నుంచి ఎక్కడి వరకు ప్రయాణించిందో టికెట్‌లో నమోదవుతుంది. అంతదూరం ప్రయాణానికి వాస్తవంగా వసూలు చేయాల్సిన టికెట్ మొత్తం కూడా అందులో ఉంటుంది. వాటి ఆధారంగానే ప్రభుత్వం రీయింబర్స్ చేస్తుంది. ఈ జీరో టికెట్ విధానాన్ని సాఫ్ట్‌వేర్‌లో అప్‌లోడ్ చేయాల్సి ఉంది. ఆ ప్రక్రియ ఇప్పుడు పూర్తి కావటంతో ప్రయోగాత్మకంగా గురువారం కొన్ని డిపోల్లో వీటిని జారీ చేసి పరిశీలించారు. శుక్రవారం నుంచి అన్ని డిపోల పరిధిలో జీరో టికెట్ జారీ చేయనున్నట్టు ఆర్టీసీ ఎండీ సజ్జనార్ తెలిపారు.

**గుర్తింపు కార్డు తప్పనిసరి**

తెలంగాణలో నివసించే మహిళలకు మాత్రమే ముహాలక్ష్మి పథకం వర్తిస్తుంది. దీంతో శుక్రవారం నుంచి కండక్టర్‌కు మహిళలు కచ్చితంగా తెలంగాణ ప్రాంత నివాసితులుగా ధ్రువపరిచే ఆధార్ కార్డు లేదా ఓటర్ కార్డు లేదా నివాస ప్రాంతాన్ని తెలిపే గుుర్తింపు కార్డు చూపించాల్సి ఉంటుంది. జిరాక్స్ కాపీ చూపించినా సరిపోతుందని అధికారులు చెబుతున్నారు. అయితే శుక్రవారం ఎవరైనా గుర్తింపు కాుర్డు మరిచిపోతే, మళ్లీ మరిచిపోవద్దని హెచ్చరించి జీరో టికెట్ జారీ చేయనున్నారు. ఆ తర్వాత మాుత్రం అనుమతించరని అధికారులు చెబుతున్నారు.

**నిధుల విడుదలపై హర్షం**

మహాలక్ష్మి పథకానికి ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క ఆర్టీసీకి రూ.374 కోట్లు విడుదల చేయటంపై కార్మిక సంఘాల నేతలు హర్షం వ్యక్తం చేశారు. అలాగే బకాయి ఉన్న ఇతర మొత్తాలను కూడా అందించి ఆర్టీసీని ఆదుకోవాలని ఎన్‌ఎంయూ నేతలు నరేందర్, కమాల్‌రెడ్డి, చెన్నారెడ్డి, ఖదీర్ తదితరులు కోరారు. ఇక ప్రజావాణి మాదిరి ఆర్టీసీ కార్మికుల సమస్యలు తెలుసుకునేందుకు 15 రోజులకోసారి కార్మిక వాణి కార్యక్రమాన్ని నిర్వహించాలని ఆర్టీసీ బోర్డు మాజీ డైరెక్టర్ నాగేశ్వరరావు కోరారు.







# ‘మహాలక్ష్మి’ నిధుల విడుదలపై భట్టి తొలి సంతకం

(మొదటి పేజీ తరువాయి)

ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, విద్యుత్ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ సునీల్‌శర్మ, ఆర్థిక శాఖ కార్యదర్శులు శ్రీదేవి, కృష్ణభాస్కర్, హరిత తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

**పౌరసరఫరాల శాఖ బాధ్యతలు చేపట్టిన ఉత్తమ్**

ఇప్పటికే నీటిపారుదల శాఖ బాధ్యతలు చేపట్టిన ఉత్తమ్ కుమార్‌రెడ్డి.. గురువారం పౌరసరఫరాల శాఖ బాధ్యతలు స్వీకరించారు. పరిపాలన సంబంధిత దస్త్రాలపై సంతకం చేశారు.

**గ్రామీణ సమాఖ్య సహాయకులకు గుర్తింపు కార్డులు**

పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా సంక్షేమశాఖ మంత్రిగా అనసూయ సీతక్క సచివాలయంలో కుటుంబ సభ్యుల సమక్షంలో బాధ్యతలు స్వీకరించారు. ఎమ్మెల్యేలు నాగరాజు, నాయిని రాజేందర్‌రెడ్డిలతో పాటు పంచాయతీ రాజ్‌శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా, కమిషనర్ హనుమంతరావు, కార్యదర్శి స్మితాసభర్వాల్ తదితరులు పాల్గొని మంత్రికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామీణ సమాఖ్య సహాయకు (వీఓఏ)లకు గుర్తింపు కార్డులు ఇచ్చే దస్త్రంపై తొలి సంతకం చేశారు. మిషన్ భగీరథలో వర్క్ ఛార్జ్‌డ్ ఉద్యోగులకు పీఆర్‌సీ బకాయిల చెల్లింపు దస్త్రంపై మరో సంతకం చేశారు.

**రాయగిరిలో క్రీడా ప్రాంగణానికి 10 ఎకరాల భూమి**

మంత్రిగా బాధ్యతలు చేపట్టిన పొంగులేటి శ్రీనివాసరెడ్డి.. భువనగిరి జిల్లా రాయగిరిలో క్రీడా ప్రాంగణ నిర్మాణానికి రూ.9.50 కోట్ల విలువైన పది ఎకరాల భూమిని కేటాయించే దస్త్రంపై తొలి సంతకం చేశారు. రాష్ట్రంలోని



33 జిల్లాల డీపీఆర్‌ఓలకు అధునాతన కెమెరాలు అందజేసే సమాచార, పౌరసంబంధాల శాఖకు చెందిన మరో దస్త్రం పై, గృహ నిర్మాణ శాఖకు చెందిన పలు పరిపాలన సంబంధిత ఫైళ్లపై సంతకాలు చేశారు. మంత్రి కుటుంబ సభ్యులు హాజరయ్యారు. ఎమ్మెల్యేలు కూనంనేని సాంబశివరావు, పాయం వెంకటేశ్వర్లు, కోరం కనకయ్య, వేముల వీరేశం, ఆదినారాయణ, బాలునాయక్, ఆది శ్రీనివాస్, యశస్విని రెడ్డితో పాటు సీనియర్ నాయకులు రేణుకాచౌదరి, రామసహాయం సురేందర్‌రెడ్డి, పలువురు అధికారులు మంత్రి పొంగులేటికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన సచివాలయంలో పౌరసంబంధాల శాఖపై సమీక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేయడంలో సమాచారశాఖ కీలక పాత్ర వహించాలని అధికారులకు సూచించారు. “ప్రభుత్వ పథకాల పట్ల ప్రజలను చైతన్యవంతులను చేయాలి. తెలంగాణ మాస పత్రికను మరింత ప్రామాణికంగా తీర్చిదిద్ది అన్ని గ్రామాలు, ప్రజాప్రతినిధులకు చేరేలా చూడాలి. జర్నలిస్టుల సంక్షేమంపై దృష్టి పెట్టాలి” అని ఆదేశాలిచ్చారు.

**సూక్ష్మ, చిన్న పరిశ్రమలకు తోడ్పాటుపై..**

ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖల మంత్రిగా



దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సచివాలయంలో పదవీ బాధ్యతలు స్వీకరించారు. సూక్ష్మ, చిన్న పరిశ్రమలకు తోడ్పాటు దస్త్రం, సమాచార హక్కు చట్టం దరఖాస్తులను ఆన్‌లైన్‌లో దాఖ లుకు వీలు కల్పించే దస్త్రాలపై సంతకాలు చేశారు. ప్రభుత్వ సేవలను మెరుగ్గా అందించేందుకు అన్ని శాఖలు, విభాగాలు డిజిటల్ సేవలను వినియోగించుకునేందుకు రూపొందించిన దస్త్రంపై మూడో సంతకం చేశారు. అనంతరం అధికారులతో సమావేశం నిర్వహించారు. కొందరు ప్రభుత్వంపై ఉద్దేశపూర్వకంగా సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారం చేస్తున్నారని, అటువంటి వారికి ఎట్టి పరిస్థితుల్లోనూ లీకులు అందించవద్దని అధికారులకు స్పష్టం చేశారు.

**1800 నర్సింగ్ పోస్టుల భర్తీపై..**

రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమం, సైన్స్, టెక్నాలజీ శాఖల మంత్రిగా దామోదర్ రాజనర్సింహ బాధ్యతలు స్వీక రించారు. కొత్తగా ఏర్పాటైన ప్రభుత్వ వైద్య కళాశాలలకు మంజూరు చేసిన 1800 నర్సింగ్ పోస్టుల భర్తీ దస్త్రంపై తొలి సంతకం చేశారు. మరి కొన్ని పరిపాలనపరమైన దస్త్రాలపై సంతకాలు చేశారు. మంత్రి కుటుంబసభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

# టీఎస్‌పీఎస్సీ వైఫల్యాలపై హైకోర్టు జడ్జితో విచారణ

(మొదటి పేజీ తరువాయి)

కేసీఆర్ నివసించిన భవనాన్ని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు కేటాయించామని, మిగిలిన మూడు భవనాలను పూర్తిస్థాయిలో ఉపయోగించుకుంటామన్నారు. అక్కడే గతంలో మాజీ మంత్రి కేటీఆర్ ఉపయోగించిన భవనాన్ని మంత్రి నివాసంగా ఉపయోగించుకుంటామని తెలిపారు. మిగిలిన రెండు భవనాల్లో ఒకటి అతిథిగృహంగా, మరొకటి ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థుల కోసం పనిచేసే విభాగం కోసం ఉపయోగిస్తామన్నారు. దిల్లీలో తుగ్లక్ రోడ్డులోని సీఎం అధికారిక నివాసమే కొనసాగుతుందన్నారు. పారదర్శకంగా, ప్రతిభకే ప్రాధాన్యమిచ్చేలా ఉన్నతాధికారుల పోస్టింగ్‌లు ఉంటాయన్నారు.

**ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీఐలో క్యాంపు కార్యాలయం**

ఎయిర్‌పోర్టు మెట్రో రైలు ప్రాజెక్టు అంత ఉపయోగకరం కాదని సీఎం అభిప్రాయపడ్డారు. ఆ మార్గం చాలా వరకు 111 జీవో పరిధిలో ఉందని, చెరువులు కూడా అత్యధికంగా ఉన్నాయని అన్నారు. అందుకే మెట్రోరైలు ఎలైన్‌మెంట్‌లో మార్పులు ప్రతిపాదించామన్నారు. గత ప్రభుత్వ హయాంలో వ్యవసాయానికి రోజూ 8 నుంచి 10 గంటల వరకు మాత్రమే సరఫరా అయ్యేదని తమ సమీక్షలో వెల్లడైందన్నారు. సింగిల్‌ఫేజ్ విద్యుత్ మాత్రమే 24 గంటలూ సరఫరా ఉండేదన్నారు. ఎంసీఆర్‌హెచ్‌ఆం డీఐలో క్యాంపు కార్యాలయం ఏర్పాటు దిశగా దృష్టి సారించామన్నారు. అక్కడున్న ఖాళీ స్థలాన్ని చదును చేసి తాత్కాలిక అవసరాలకు వినియోగిస్తామన్నారు. ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీఐ కార్యకలాపాలకు అవరోధం లేకుండా క్యాంపు కార్యాలయంలోకి వెళ్లేందుకు వీలుగా ప్రత్యేకంగా ఖాళీ స్థలం వైపు గేటు ఏర్పాటు చేయడం వల్ల ఉపయోగం ఉంటుందన్నారు.

**ఒకే ఆవరణలో శాసనసభ, మండలి**

శాసనసభ, మండలి ఒకే ఆవరణలో ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని రేవంత్ తెలిపారు. ప్రస్తుతం ఉన్న భవనాలనే ఉపయోగించుకుంటూ కొన్ని మార్పులతో ప్రత్యేకంగా పార్లమెంటులో సెంట్రల్ హాల్ లాంటి వసతి కోసం మార్పులు చేస్తామన్నారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, అధికారులు ఉపయోగించే సుమారు 300 వాహనాలకు పార్కింగ్ ఉండేలా ఏర్పాట్లు చేస్తామన్నారు. అసెంబ్లీ సమీపంలోని నర్సరీ స్థలంతో పాటు శాసనసభ ఆవరణలోని స్థలాలను పూర్తిగా ఉపయోగించుకుంటామన్నారు. జూబ్లీ హాల్‌ను గతంలోలా ప్రత్యేక సమావేశాలు, కార్యక్రమాలకు వినియోగిస్తామన్నారు. శుక్రవారం ఉభయ సభలనుద్దేశించి గవర్నర్ ప్రసంగించిన అనంతరం.. సమావేశాల కొనసాగింపుపై నిర్ణయం తీసుకుంటామన్నారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్య పరిష్కరిస్తామన్నారు.

# హైకోర్టు భవన సముదాయానికి జనవరిలో శంకుస్థాపన

(మొదటి పేజీ తరువాయి)



ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆలోక్ అరాధే గురువారం హైదరాబాద్ ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీలో సమావేశమయ్యారు. ప్రస్తుత హైకోర్టు భవనాలు శిథిలావస్థలో ఉన్న దృష్ట్యా రాజేంద్రనగర్‌లో ఇప్పటికే కేటా యించిన 100 ఎకరాల్లో నూతన భవన నిర్మాణానికి అవసరమైన నిధులు కేటాయించాలని ప్రధాన న్యాయమూర్తి సీఎం దృష్టికి తెచ్చారు. జిల్లా కోర్టు భవనాల నిర్మాణానికి కూడా సహకరించాలన్నారు. స్పందించిన సీఎం భవన నిర్మాణానికి జనవరిలో శంకుస్థాపన చేసేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, సీఎంవో కార్యదర్శి శేషాద్రి, రెవెన్యూ శాఖ ముఖ్యకార్యదర్శి నవీన్ మిత్తల్, రిజిస్ట్రార్ జనరల్ తిరుమలాదేవి, న్యాయశాఖ కార్యదర్శి రెండ్ల తిరుపతి, హైదరాబాద్, రంగారెడ్డి జిల్లా కలెక్టర్లు భారతీ హొళికెరి, అనుదీప్ తదితరులతో ముఖ్య మంత్రి ఈ విషయమై సమీక్షించారు. శంకుస్థాపన ఏర్పాట్లు చేయాలని ఆదేశాలిచ్చారు. ప్రస్తుత హైకోర్టు భవనం చారిత్రక కట్టడమైనందున, దాన్ని పునరుద్ధరించి పరిరక్షించాలని సూచిం చారు. నూతన భవన సముదాయంలోకి హైకోర్టు తరలింపు పూర్తయిన తర్వాత .. ప్రస్తుతం భవనాన్ని సిటీ కోర్టులు లేదా ఇతర కోర్టు కార్యకలాపాలకు వినియోగించాలని నిర్దేశించారు.

# ఆర్ఆర్ఆర్‌పై అడుగులు ముందుకు!

**హైదరాబాద్:** ప్రాంతీయ రింగు రోడ్డు (ఆర్ఆర్ఆర్) నిర్మాణంలో చిక్కుముడులు వీడనున్నాయి. తొలుత నిర్మాణం చేపట్టనున్న ఉత్తర భాగం మార్గంలో ఉన్న విద్యుత్తు, టెలికం, తాగునీటి పైపులు తదితర వినిమయ వస్తువుల (యుటిలిటీస్) తరలింపు భారాన్ని ఎవరు భరించాలన్న అంశం కొన్ని నెలలుగా పీటముడిగా మారింది. దీనిపై తాము సానుకూలంగా ఉన్నట్లు తాజాగా రాష్ట్ర రహదారులు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి కేంద్రానికి సూచనప్రాయంగా తెలిపారు. దీంతో తదుపరి చర్యలపై అధికారులు దృష్టిపెట్టారు. హైదరాబాద్ అవుటర్ రింగ్‌రోడ్డుకు వెలుపల రెండు భాగాలుగా 347.84 కిలోమీటర్ల మేర ఈ రహదారిని నిర్మించనున్న విషయం తెలిసిందే. తొలిదశ కింద చేపట్టే 158.64 కిలోమీటర్ల ఉత్తర భాగానికి (సంగారెడ్డి- నర్సాపూర్- తూప్రాన్- చౌటుప్పల్) కేంద్రం రెండేళ్ల కిందటే జాతీయ రహదారి హోదా ప్రకటించింది. ఈ భాగంలో 70 శాతానికిపైగా భూసేకరణ వ్యవహారం కొలిక్కి వచ్చింది. భూసేకరణ వ్యయాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెరిసమానంగా భరించేందుకు ఒప్పందం చేసుకున్నాయి. రహదారి నిర్మాణ బాధ్యతను కేంద్ర ప్రభుత్వం తీసుకుంది. ఆ మేరకు యుటిలిటీస్ తరలింపు వ్యయాన్ని కేంద్రమే భరించాలి. అయితే రహదారి నిర్మాణ వ్యయం భారీగా ఉన్నందున యుటిలిటీస్ తరలింపు వ్యయాన్ని రాష్ట్రమే భరించాలని కేంద్రం గతంలో లేఖ రాసింది. భవిష్యత్తు అవసరాలను పరిగణనలోకి తీసుకుని భూసేకరణ వ్యయంలో సగం భరించేందుకు అంగీకరించామని, యుటిలిటీస్ తరలింపు వ్యయం భరించటం సాధ్యం కాదని రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యుత్తరం రాసింది. దీంతో గత ఆరేడు నెలలుగా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారింది. వీటి తరలింపునకు సుమారు రూ.200 కోట్ల వరకు వ్యయం అవుతుందని అంచనా. తాజాగా రాష్ట్రానికి సంబంధించి పెండింగ్‌లో ఉన్న జాతీయ రహ దారుల ప్రాజెక్టులపై కేంద్ర రవాణా, జాతీయ రహదారుల మంత్రి నితిన్ గడ్కరీతో రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి చర్చించారు. యుటిలిటీస్ తరలింపు వ్యయం ప్రస్తావనకు రాగా.. తమవంతు సహకారం అందిస్తామని తెలిపిన కోమటిరెడ్డి.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి వివరించి తుది నిర్ణయాన్ని వెల్లడిస్తామని హామీ ఇచ్చినట్లు సమా చారం. ఫిబ్రవరి చివరలో పార్లమెంటు ఎన్నికల షెడ్యూల్ విడుదలయ్యే అవకాశం ఉంది. ఆలోగా ఉత్తర భాగం నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారా? లేదా? అన్నది ప్రస్తుతం ఆసక్తికరంగా మారింది

# ఇంధన పొదుపులో తెలంగాణకు జాతీయ అవార్డు



**హైదరాబాద్:** ఇంధన పొదుపులో రాష్ట్రానికి 2023 ఏడాదికి ద్వితీయ అవార్డు లభించింది. గురువారం దిల్లీ విజ్ఞాన్‌భవన్‌లో జరిగిన జాతీయ ఇంధన పొదుపు అవార్డుల ప్రదాన కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపదీముర్ము చేతుల మీదుగా తెలంగాణ రాష్ట్ర పునరుత్పాద ఇంధన అభివృద్ధి సంస్థ (టీఎస్‌రెడ్కో) ఎండీ నీలం జానయ్య, డీజీఎం టి.శ్రీనివాసులు అవార్డు అందుకున్నారు. ఇంధన పొదుపు సూచీలో రాష్ట్రం 78 పాయింట్లు సాధించిందని, 2022 తో పోలిస్తే 15.4శాతం అదనపు అభివృద్ధి నమోదు వివరించారు.

# జీజీబీఎస్‌ఈ సిమెంట్ వినియోగాన్ని తగ్గించొచ్చు





వాయిస్ టుడే న్యూస్, పటాన్ చెరు : ఉక్కు పరిశ్రమలో ఉప ఉత్పత్తి అయిన గ్రౌండ్ గ్రాన్యులేటెడ్ బ్లాస్ట్ ఫర్నేస్ స్లాగ్ (జీజీబీఎస్)ను వినియోగించి సిమెంట్ వాడకాన్ని 25 నుంచి 70 శాతం వరకు తగ్గించవచ్చని జేఎస్‌డబ్ల్యూ ప్రైవేట్ లిమిటెడ్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ పణ్ముఖ రెడ్డి చెప్పారు. గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీలోని సివిల్ ఇంజనీరింగ్ విభాగం 'అధ్వరస్థంలో మన్నికైన్త్, స్థిరమైన, పర్యావరణ హిత కాంక్రీట్ కోసం స్లాగ్ బేస్డ్ ఉత్పత్తి వినియోతంశంపై గురువారం ఆయన ఆతిథ్య ఉపన్యాసం చేశారు.

ఓపీసీగా పిలిచే సాధారణ పోర్ట్లాండ్ సిమెంట్ వంటి సంప్రదాయ వనరుల లభ్యత క్షీణిస్తున్నందున, భవిష్యత్తు తరాలకు ప్రత్యామ్నాయ సిమెంటేషన్ పదార్థాల అవసరం ఏర్పడిందన్నారు. సిమెంట్ ఉత్పత్తి కాలుష్యానికి దారితీస్తున్నందున, పర్యావరణ పరిరక్షణకు, నిర్మాణ అవసరాలను తీర్చడానికి ఫ్లైయాష్, మైక్రో సిలికా, వరిపొట్టు, జీజీబీఎస్ వంటి ప్రత్యామ్నాయాల అన్వేషణ మొదలైందన్నారు.

జీజీబీఎస్ను ఉపయోగించడం ద్వారా థర్మల్ క్రాస్లు, ప్రాజెక్టు ఖర్చు, వేడిని గణనీయంగా తగ్గించడమే గాక కాంక్రీటు నిర్మాణాల మన్నిక పెరిగి, దీర్ఘకాలం దృఢంగా ఉంటాయని పణ్ముఖరెడ్డి చెప్పారు. మట్టి స్థిరీకరణలో కూడా జీజీబీఎస్ క్రియాశీలపాత్ర పోషిస్తోందని, తద్వారా జాతీయ రహదారులు, సర్వేలలో దీని వినియోగం పెరిగిందన్నారు. గీతం ప్రాంగణంలో ఆయన మొక్కలు నాటి, ఆకుపచ్చ, స్వచ్ఛమైన పర్యావరణ ప్రాముఖ్యతను చాటిచెప్పారు.

సివిల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ అఖిలేష్ చేపూరి అతిథిని సత్కరించి, గీతం-జేఎస్ డబ్ల్యూల మధ్య నిరంతర భాగస్వామ్యం కొనసాగాలని అభిలషించారు. ఈ కార్యక్రమంలో సివిల్ ఇంజనీరింగ్, ఆర్కిటెక్చర్ విద్యార్థులు, పలువురు అధ్యాపకులు పాల్గొన్నారు.



## ఓయూ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టాలి: పీడీఎస్యూ

సికింద్రాబాద్, డిసెంబర్ 14 (వాయిస్ టుడే ప్రతినిధి): ఉస్మానియా యూనివర్సిటీలో విద్య అభివృద్ధి కోసం నూతన ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని పీడీఎస్యూ నాయకులు విజ్ఞప్తి చేశారు. ఓయూ విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం గతంలో ఓయూ స్టూడెంట్ ఎజెండా రూపొందించామని గుర్తు చేశారు. దాని అమలు కోసం ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఓయూ ఆర్ట్స్ కళాశాల ఆవరణలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో పీడీఎస్యూ జాతీయ నాయకుడు ఎస్. నాగేశ్వరరావు, ఓయూ అధ్యక్షుడు ఎన్. సుమంత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్టూడెంట్ ఎజెండా అమలు కోసం పీడీఎస్ యూ దశలవారీగా ముందుకు పోతుందని తెలిపారు. ప్రైవేట్ యూనివర్సిటీల ఏర్పాటు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవడంతో పాటు వర్సిటీలలో విద్యార్థి సంఘాల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌ఈయూ నాయకులు రుక్మత్ పాషా, సంపత్, మహేశ్, క్రాంతి, సంతోష్, సుమన్, నరేశ్, మధు, శ్రీకాంత్, యశ్వంత్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఓయూలో ప్రజాస్వామ్య వాతావరణాన్ని కల్పించాలని విద్యార్థుల ర్యాలీ, ఆందోళన



సికింద్రాబాద్, డిసెంబర్ 14 (వాయిస్ టుడే ప్రతినిధి): ఉస్మానియా యూనివర్సిటీలో ప్రజాస్వామ్య వాతావరణాన్ని పునరుద్ధరించేంతవరకు పోరాడుతామని పలువురు విద్యార్థి సంఘ నాయకులు హెచ్చరించారు. యూనివర్సిటీ అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్ వద్ద ఉన్న ముల్లకంచెలను, భారీకేట్లను తొలగించి ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించి, విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం ఓయూ లైబ్రరీ నుండి విద్యార్థులు ర్యాలీగా బయలుదేరి పరిపాలన భవనం వద్ద ధర్నా చేపట్టారు. కొందరు విద్యార్దులు ముల్లకంచేలను తొలగించే ప్రయత్నం చేశారు. ఆడుకున్న పోలీసులు విద్యార్థులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ తరలించారు.

ఈ సందర్భంగా పలువురు విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ...వంద సంవత్సరాల చరిత్ర కలిగిన ఉస్మానియా యూనివర్సిటీలో వీసీ ప్రొఫెసర్ రవీందర్ నియంతగా వ్యవహరిస్తూన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమానికి వేదికగా నిలిచిన ఆర్ట్స్ కాలేజ్ ప్రాంగణంలో సభలు సమావేశాలు పెట్టుకోకుండా ఆంక్షలు విధిస్తూ నియంతలా వ్యవహరిస్తున్నాడని మండిపడ్డారు. మరోపక్క యూనివర్సిటీలో అశాస్త్రీయంగా అన్ని కోర్సుల ఫీజులు పెంచి పేద, మధ్యతరగతి విద్యార్థులకు చదువును దూరం చేసేలా వ్యవహరిస్తున్నాడన్నారు. ఇప్పటికే యూనివర్సిటీలో మౌలిక వసతులు లేక పూర్తిస్థాయిలో శాశ్వత ప్రొఫెసర్లు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. విద్యార్థులు తమ సమస్యలను విసి దృష్టికి తీసుకెళ్లేందుకు అవకాశం లేకుండా పరిపాలన భవనం చుట్టూ ముళ్లకంచెలను, భారీ గేళ్లను ఏర్పాటు చేశారన్నారు. ఎన్నో ఏళ్లుగా యూనివర్సిటీలో పనిచేసిన కార్మికులను తొలగించి ఆస్థానంలో బి సెక్యూర్ వ్యవస్థను ఏర్పాటు చేసుకొని విద్యార్థులను కలవకుండా చేశారన్నారు. గతంలో పలుమార్లు ముళ్ళకంచలు భారీకేట్లను తొలగించాలని విన్నవించుకున్న పట్టించుకునే పరిస్థితి లేకపోవడంతో విద్యార్థులు రీసెర్చ్ స్కాలర్స్ భారీ ర్యాలీతో పరిపాలన భవనం వైపు దూసుకెళ్లి ముల్లకంచలను తొలగించే ప్రయత్నం చేశామన్నారు. పరిపాలన భవనం వద్దఉన్న ముల్లకంచెలను భారీ గేట్లను తొలగించేంతవరకు విద్యార్థులను సమీకరించి ఉద్యమాలను ఉదృతం చేస్తామని హెచ్చరించారు.

## మార్వెల్ స్పోర్ట్స్ క్లబ్ ని ప్రారంభించిన ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్..



కుత్బుల్లాపూర్ వాయిస్ టుడే (డిసెంబర్ 14) : 125 డివిజన్ గజులరామారం పరిధిలోని దేవేందర్ నగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన మార్వెల్ స్పోర్ట్స్ క్లబ్ ని ఈరోజు ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా కార్పొరేటర్ రావుల శేషగిరిరావు తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు క్రాంతి, ప్రవీణ్, సునీల్, ఆమీర్ వారికి ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కస్తూరి బాలరాజు, అడ్వకేట్ కమలాకర్, షేక్ మొహమ్మద్ హుస్సేన్, వెంకటేష్, మంజుల, జునైద్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన భట్టి



ఆర్థిక మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన భట్టి తొలి సంతకం దేనిపైనంటే? ఆర్థిక, ప్రణాళిక, విద్యుత్ మంత్రిత్వ శాఖల బాధ్యతలు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్వీకరించారు. గురువారం ,రాష్ట్ర సచివాలయంలో ఆర్థక మంత్రిగా బాధ్యతలు చేపట్టిన భట్టి. మొదటగా కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీల అమలులో భాగంగా మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు కల్పిస్తున్న ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం సబ్సిడీని 374 కోట్ల రూపాయలు ఆర్టీసీకి విడుదల చేస్తూ తొలి సంతకం చేశారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ సాయాన్ని రూ.10 లక్షలకు పెంచుతూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి అనుగుణంగా రూ.298 కోట్ల రూపాయలను వైద్య ఆరోగ్య శాఖకు విడుదల చేస్తూ రెండవ సంతకం చేశారు. ఆపై ద్యుత్ సబ్సిడీ 996 కోట్ల రూపాయలు విడుదల ఫైలుపై సంతకం చేశారు. అలాగే సమ్మక్క సారక్క జాతర ఏర్పాట్ల కొరకు రూ.75 కోట్ల రూపాయలు వివిధ శాఖల మంజూరుకు సిఫారసు చేసిన ఫైలుపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సంతకం చేశారు.

## ఇంద్రేశ్వర స్వామి ఆలయంలో కార్తీక వనసమారాధన





వాయిస్ టుడే న్యూస్, పటాన్ చెరు : శ్రీ ఇంద్రేశ్వర శివాలయంలో కార్తీక వన సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించిన శ్రీ వాష్య భారతి బ్రాహ్మణ సమాఖ్య సంఘం సభ్యులు.

పటాన్ చేరు నియోజకవర్గ పరిధిలోని బీరంగూడ మల్లారెడ్డి నగర్ కాలనీ, శ్రీ వాస్య భారతి బ్రాహ్మణ సమాఖ్య ఆధ్వర్యంలో ఇంద్రేశం గ్రామంలో ఉన్న శ్రీ ఇంద్రేశ్వర స్వామి ఆలయంలో కార్తీక వనసమారాధన, నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో మల్లారెడ్డి కాలనీకి చెందిన బ్రాహ్మణ సంఘం సభ్యులు పాల్గొని ఆలయంలో స్వామివారికి అభిషేకంతోపాటు పవిత్ర పూజలు నిర్వహించారు. పూజల అనంతరం వారంతా పచ్చని చెట్ల కింద రుచికరమైన సంప్రదాయ భోజనాన్ని ఆస్వాదించారు. అనంతరం, శ్రీ వాస్య భారతి సమాఖ్య సభ్యుల పరిచయ కార్యక్రమం నిర్వహించారు. పిల్లలు, మహిళలు మరియు పురుషులతో సహా అందరూ ఆహ్లాదకరమైన వాతావరణంలో ఆట పాటలతో ఉల్లాసంగా గడిపారు.

శ్రీ వాస్య భారతి బ్రాహ్మణ సమాఖ్య ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమాన్ని సమాఖ్య సభ్యులందరూ అభినందించారు. మన సంఘాన్ని బలోపేతం చేసేందుకు భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించారు.

## అభివృద్ధి విషయంలో రాజీపడే ప్రసక్తే లేదు

### - ఎమ్మెల్యే కేపీ వివేకానంద



కుత్బుల్లాపూర్ వాయిస్ టుడే (డిసెంబర్ 14) : ఈరోజు సాయంత్రం కొంపల్లి మున్సిపాలిటీ పరిధి అపర్ణ ఫామ్ గ్రోవ్' స్ నందు కొంపల్లి మున్సిపాలిటీ మహిళ అధ్యక్షురాలు ఎడమ సంగీత భాస్కర్ రెడ్డి అధ్వర్యంలో జరిగిన అభినందన సభ కార్యక్రమానికి కొంపల్లి మున్సిపల్ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్ తో పాటు ఎమ్మెల్యే కేపీ వివేకానంద ముఖ్యఅతిథిగా హాజరవగా అపర్ణ ఫామ్ గ్రోవ్' స్ వాసులు ఎమ్మెల్యే కేపీ వివేకానంద ని శాలువాతో సత్కరించి హ్యాట్రిక్ విజయం అందుకున్నందుకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద మాట్లాడుతూ దాదాపు 15 కోట్ల రూపాయల నిధులతో వాటర్ రిజర్వాయర్, వాటర్ పైప్లైన్ నిర్మాణము, వీధిదీపాల ఏర్పాటు వాటి అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని నిధులతో శివారు మున్సిపాలిటీల అభివృద్ధి చేపడతామన్నారు. అభివృద్ధి విషయంలో కాంప్రమైజ్ అయ్యే ప్రసక్తే లేదన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గంగయ్య నాయక్, మాజీ ఎంపీపీ సన్న కవిత శ్రీశైలం యాదవ్, కౌన్సిలర్స్ రవీందర్ యాదవ్, పూజారి వసంత, సీనియర్ నాయకులు జంధా కుమార్, తెల్లా వినోద్, శ్రీకాంత్ రెడ్డి, జీ.సంతోష్ కుమార్, సీహెచ్. శ్రీనివాస్ రెడ్డి, పీ.బాల్ రాజ్, అజయ్, దుర్గా రావు, నాగార్జున రెడ్డి, బాబు, అవని రెసిడెంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు రమణా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా ప్రగతినగర్ భాష్యం వార్షికోత్సవ వేడుకలు

కూకట్పల్లి : డిసెంబర్ 14 (వాయిస్ టుడే) ప్రగతినగర్ భాష్యం 11వ వార్షికోత్సవ వేడుకలను గురువారం కుత్బుల్లాపూర్ మండలం, ప్రగతినగర్ లో ఉన్న భాష్యం పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎ.ఎమ్.ఎస్ కాలేజి రిటైర్డ్ ప్రిన్సిపల్ డా. జి.ఎల్.కె.దుర్గ హాజరై ప్రసంగించారు. విద్యార్థులు సాంస్కృతిక నృత్య ప్రదర్శనలతో తమ ప్రతిభను చాటారు. ఎకడమిక్స్ టాపర్,100 శాతం అటెండన్స్ ఉన్న విద్యార్థినీ, విద్యార్థులకు జి.ఎల్.కె.దుర్గ, జెడ్ ఇఓ శిరీష, పాఠశాల ప్రిన్సిపల్ ప్రియాంక చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రుల సహకారం తో ఈకార్యక్రమం విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థినీ, విద్యార్థులకు సంస్థ తరపున అభినందనలు తెలియజేశారు.

## తెలుగు భాషా సాహిత్యాలను సమాజంలోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత విద్యార్థుల పైనే ఉంది: గోరేటి వెంకన్న




సికింద్రాబాద్, డిసెంబర్ 14 (వాయిస్ టుడే ప్రతినిధి): తెలుగు భాషా సాహిత్యాలను సమాజంలోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత విద్యార్థుల పైనే ఉందని ఎమ్మెల్సీ, ప్రముఖ కవి గోరేటి వెంకన్న అన్నారు. ఉస్మానియా యూనివర్సిటీ తెలుగు విభాగం ఆధ్వర్యంలో ప్రొఫెసర్ కాశీం అధ్యక్షతన ఓయూ సాహిత్య వేదిక కవితా దుందుభి ఆరవ వార్షికోత్సవ సభను గురువారం ఓయూ లో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గోరేటి వెంకన్న హాజరై మాట్లాడారు. మనసును కదిలించే శక్తి వచన కవిత్వానికి ఉన్నదని ఆయన చెప్పారు. పాట, రచన పద్ధతులను వివరించారు. అనంతరం గౌరవ అతిథిగా హాజరైన నందిని సిద్ధారెడ్డి మాట్లాడుతూ.. హృదయానికి కనెక్ట్ అయ్యే వచనం రాసే ప్రతి ఒక్కరూ కవే అని ఆయన పేర్కొన్నారు. ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ చింతా గణేష్ మాట్లాడుతూ..ఓయూ సాహిత్య వేదిక ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అక్కిరాజు రామకృష్ణారావు, చింతల యామిని, రాచకొండ రమేష్, తులసి గారి నరసింహ, శివరాత్రి సుధాకర్, రేలారే గంగ, సుక్క రామనర్సయ్య, పాటమ్మ రాంబాబు, మీసాల లక్ష్మణ్, చంద్రయ్య, ఉదయభాను, తలారి ఢాకన్న, తగుళ్ళ గోపాల్, పేర్ల రాము, శరణ్య, తెలుగు విభాగం ప్రొఫెసర్లు, సాహిత్య వేదిక అధ్యక్ష కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు, విద్యార్థులు, పరిశోధకులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని బలోపేతం చేయాలి: రాగల్ల ఉపేందర్




సికింద్రాబాద్, డిసెంబర్ 14(వాయిస్ టుడే ప్రతినిధి): మాదిగ జాతి సంక్షేమానికి ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని నిర్మాణాత్మకంగా బలోపేతం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల్ల ఉపేందర్ పిలుపునిచ్చారు. బస్తీలను దండోర ఉద్యమ కేంద్రాలుగా మార్చాలని సూచించారు. బౌద్ధనగర్ డివిజన్ పార్సిగుట్టలోని ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యాలయంలో ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల జిల్లా సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉపేందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్గీకరణకు చట్టబద్ధత కోసం మాదిగ జాతి చేస్తున్న ఉద్యమం ప్రస్తుతం కీలక దశకు చేరిందని అన్నారు. కోర్టు ప్రక్రియ పూర్తి చేసుకుని, వర్గీకరణ అతి త్వరలో జరగడం ఖాయమన్నారు. 30 ఏళ్లుగా మాదిగ, మాదిగ ఉపకులాల హక్కుల కోసం పోరాడుతూనే, సమాజంలోని అన్ని వర్గాల పక్షాన నిలబడి పాలకులతో ఎమ్మార్పీఎస్ పోరాడుతోందని గుర్తు చేశారు. జాతి భవిష్యత్తు కోసం మాదిగలంతా ఏకమై ఉద్యమం వైపు కదలాలని కోరారు. పోరాటంలో వీరులుగా ముందుకు సాగుతున్న మాదిగ బిడ్డలు రాజకీయ శక్తిగా ఎదిగేందుకు చైతన్యం పెంచుకోవాలని సూచించారు. నెలరోజుల పాటు అన్ని అనుబంధ సంఘాలకు కమిటీలను ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలి: అఖిల భారతీయ విద్యార్థి పరిషత్

సికింద్రాబాద్, డిసెంబర్ 14 (వాయిస్ టుడే ప్రతినిధి): రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి చింతకాయల ఝాన్సీ డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఫీజు నియంత్రణ చట్టం అమలులోకి తీసుకురావాలని, ఆ దిశగా చర్యలు తీసుకోవాలని కోరారు. తార్నాకలోని ఏబీవీపీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఏబీవీపీ జాతీయ కార్యదర్శి శ్రవణ్ బిరాజ్తో కలిసి ఝాన్సీ పాల్గొన్నారు.

వాయిస్ టుడే
హైదరాబాద్
శుక్రవారం, 15 డిసెంబరు, 2023

# జనం లేక జనంలోకి కోతుల గుంపు



**భయాందోళనలో ప్రజలు**

**ఇది మనిషి చేసిన పాపమే**

**అంతర్జాతీయ కోతుల దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కథనం**

రాయికల్ (వాయిస్ టుడే) రాయికల్ పట్టణంలోని వందలాది కోతుల గుంపు జన నివాసాలపై ఎక ధాటిగా దాడి చేస్తున్నాయి, ఇంట్లో ఎది దొరికితే దాన్ని ఎత్తుక పోతున్నాయి బయట పాడేస్తున్నాయి, ప్రజల పైన దాడికి ఎగ బడుతున్నాయి దాంతో భయాందోళనతో జనాలు పరుగులు తీస్తున్నారు ఇండ్లలోకి చేరి చిందర వందర చేసి వస్తువులను ధ్వంసం చేస్తున్నా కోతుల దాడులతో ప్రజలకు నష్టం వాటిల్లుతుంది, పట్టణంలోని కేశవ నగర్ తదితర శివారు కాలనీలలో కోతుల వలన ఇబ్బందులు పడుతున్నారు,అధికారులు తగు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

**ఇది మనిషి చేసిన పాపమే**

మనుషులు వారి మనుగడ కోసం అడవులను నరికి నివాసాలు ఏర్పాటు చేసుకొని రాను రాను అడవిని కనుమరుగు చేస్తున్నారు ప్రస్తుతం ఉన్న అడవిలో పశుపక్షాదులతోపాటు జంతువులు తినేందుకు పండ్లు ఫలాలు చెట్లు లేకపోవడంతో ఆకలితో కోతుల గుంపు ఊర్ల మీద పడి ఎం దొరికితే అది తిని కడుపు నింపుకుంటున్నాయి. దాంతో ప్రకృతి వైపరీత్యం గా కోతులు మారాయని మనిషి చేసిన పాపానికి మనిషే ఇబ్బందులు ఎదుర్కొంటున్నాడని పర్యావరణ ప్రేమికులు హితబోధ చేస్తున్నారు.

**అడవులలో పండ్ల మొక్కలు పెంచాలి**

అడవులలో పండ్ల మొక్కలు పెంపకం వేగంగా చెపట్టాలి కోతుల సరిపడా తిండి అటవీ ప్రాంతంలో దొరికితే నివాసాల వద్దకు రావని ప్రభుత్వం ఏర్పాటు చేసిన మంకి ఫుడ్ కోర్ట్ లు ఎక్కడ కనిపించడం లేదని ప్రభుత్వాలు కోతుల నివారణకు వేగంగా చర్యలు తీసుకోవాలని ప్రజలుడిమాండ్ చేస్తున్నారు



## శ్రీ సరస్వతీ శిశు మందిర్ హైస్కూల్‌కు 1 లక్ష రూపాయల విరాళం

కరీంనగర్, డిసెంబర్ 14 (వాయిస్ టుడే): శ్రీ సరస్వతీ శిశు మందిర్ హైస్కూల్ కరీంనగర్ పాఠశాలకు సింగిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, నూతనంగా నిర్మిస్తున్న భవన నిర్మాణమునకు 1,00,000/- విరాళంగా అందించారు. ఈ సందర్భంగా శ్రీ సరస్వతీ విద్యాపీఠం పాఠశాల అధ్యక్షులు శ్రీ బల్మూరి కరుణాకర్ రావు, కార్యదర్శి ఇంజనీర్ కోల అన్నారెడ్డి, డా. ఎడవెల్లి విజయేంద్ర రెడ్డి, డా.రమణాచారి, ఎలగందుల సత్యనారాయణ, మేచినేని దేవేంద్రరావు, గోలి పూర్ణచందర్, కామారపు ప్రసాద్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజమౌళి, పూర్వ విధ్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



## వేదశ్రీ డిగ్రీ కళాశాలలో నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

ఇల్లంతకుంట, డిసెంబర్ 14(వాయిస్ టుడే) రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలో గురువారం రోజున వేదశ్రీ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ బత్తిని ఆంజనేయులు ఆధ్వర్యంలో వేదశ్రీ డిగ్రీ కళాశాల నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత సంవత్సరంలోని లోపాలను సరిదిద్దుకుంటూ కొత్త సంవత్సరంలో మనం అనుకున్న లక్ష్యాలను సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు రమణ, శ్రీను,రమేష్,శేఖర్, సురేందర్, భార్గవ్,గ్రీష్మ, రేష్మ తబస్సుం, అవంతిక పాల్గొన్నారు.



## అలరించిన స్టూడెంట్స్ మెగా మ్యాజిక్ షో

రాయికల్ (వాయిస్ టుడే) రాయికల్ పట్టణంలోని లక్ష్మి గార్డెన్ లో ప్రముఖ ఇంద్రజాలికుడు గొల్లపల్లి రత్నాకర్ గౌడ్, మామిడాల నాగరాజు ఆధ్వర్యంలో మెగా మ్యాజిక్ షో నిర్వహించారు. ప్రత్యేకంగా గిన్నిస్ వరల్డ్ రికార్డ్ విన్నర్ కిషన్ జి జగ్గర్ బొంబాయి సర్కస్ షో, ఏడు కత్తులను మింగడం, జబర్దస్త్ ఫేమ్ గౌరీష్ మాట్లాడే బొమ్మతో చేసిన మిమిక్రీ, శ్రీనివాస్ చేసిన ఇంద్రజాల ప్రదర్శన విద్యార్థులలో ఉత్సాహాన్ని నింపాయి. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు తాటిపాముల కిరణ్ కమలాకర్,గోపి, రుషింద్ర, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## 6 గ్యారంటీలను తప్పకుండా అమలు చేస్తాం..

**మండల కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు చిదురాల స్వరూప**

భీమదేవరపల్లి వాయిస్ టుడే డిసెంబర్ 13: తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీ హామీలను తప్పకుండా నెరవేస్తామని భీమదేవరపల్లి మండల కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు స్వరూప అన్నారు. మండలంలోని ముల్కనూర్ గ్రామంలో మండల మహిళా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో స్వరూప మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి వారం రోజులు కూడా కాలేదు బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు రైతుబంధు,రుణమాఫీ ఇవ్వలేదని అడగడం విడ్డూరంగా ఉందన్నారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం, బి ఆర్ ఎస్ పార్టీ అవినీతిపై శ్వేత పత్రం విడుదల చేస్తామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు రోజుల్లోనే రెండు పథకాలు అమలు చేయడం జరిగింది రాబోయే వంద రోజుల్లో మిగిలిన 4 గ్యారంటీ పథకాలు తప్పకుండా అమలు చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పినట్లు స్పష్టం చేశారు. తెలంగాణ ఏర్పడినప్పుడు బిఆర్ఎస్ ప్రభుత్వానికి మిగులు బడ్జెట్ తో ఇవ్వడం జరిగింది కానీ ఇప్పుడు అప్పుల కుప్పగా మార్చారు. 88 వేల కోట్ల విద్యుత్ బకాయిల పై సమాధానం చెప్పాలన్నారు.నిరుద్యోగ భృతి, దళితునికి మూడు ఎకరాల భూమి ఎందుకు ఇవ్వలేదో చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వంగర గ్రామ శాఖ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు కులకంఠ అమల, గట్ల నర్సింగాపూర్ గ్రామశాఖ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు కవ్వంపల్లి స్వర్ణలత, విశ్వనాథ కాలనీ మహిళ అధ్యక్షురాలు తిరుమల, గీకురు సరోజన, బొడ్డు లక్ష్మి, బత్తిని యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి పార్టీ మండల అధ్యక్షుడి రేసులో నలుగురు

**ఖాళీ అయిన మండల అధ్యక్షుడి స్థానాన్ని భర్తీ చేయాలంటున్న కార్యకర్తలు,నాయకులు...**

చిగురుమామిడి (వాయిస్ టుడే): కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల బిజెపి పార్టీ మండల అధ్యక్షుడుగా పనిచేసిన దుడ్డేల లక్ష్మీనారాయణ అ పార్టీకి రాజీనామా చేసి అసెంబ్లీ ఎన్నికల ముందు బిఆర్ఎస్ పార్టీలో చేరడంతో ఖాళీగా ఉన్న మండల అధ్యక్షుడి స్థానాన్ని వెంటనే ఎన్నిక చేయాలని బిజెపి పార్టీ కార్యకర్తలు, నాయకులు, పార్టీ అభిమానులు బీజేపీ అధిష్టానాన్ని కోరుతున్నారు. అసెంబ్లీ ఎన్నికల ముందు మండల అధ్యక్ష పదవి ఖాళీ కావడంతో అప్పుడే అధ్యక్షుడి ఎంపిక చేస్తే పార్టీ పరంగా ఇబ్బంది అవుతుందని భావించి తాత్కాలికంగా నిలుపుదల చేశారని సమాచారం. కాగా మండల అధ్యక్షుడు కోసం బిజెపి మండల ప్రధాన కార్యదర్శులు కొండాపూర్ గ్రామానికి చెందిన పైడిపేల్లి శ్రీనివాస్ గౌడ్, ముదిమాణిక్యం గ్రామానికి చెందిన పోలోజు సంతోష్ కుమార్, బిజెపి పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఇందుర్తి గ్రామానికి చెందిన చెప్యాల మురళి మనోహర్ గౌడ్, చిగురుమామిడి మండల కేంద్రానికి చెందిన పొన్నం శ్రీనివాస్ లు మండల అధ్యక్ష పదవి కోసం ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తుంది. మండల అధ్యక్ష పదవి కోసం ఈ నలుగురితో పాటు మరికొంతమంది కూడా తమ ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. అయితే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు, ఎంపీ ఎలక్షన్లు, తదితర ఎన్నికలు జరుగునున్న దృశ్య పార్టీ అధిష్టానం ఆచితూచి అడుగులు వేస్తున్నట్టు తెలుస్తుంది. మండల అధ్యక్ష పదవిని కార్యకర్తల సమక్షంలో ఎన్నిక చేయాలని కొంతమంది కార్యకర్తలు,నాయకులు కోరుతున్నారు.



## లయన్స్ క్లబ్ భీమదేవరపల్లి ఆధ్వర్యంలో నోట్ బుక్స్ పంపిణ




భీమదేవరపల్లి వాయిస్ టుడే డిసెంబర్ 14: మండలము లోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల లో విద్యార్థినులకు లయ%ఎ%న్స్ క్లబ్ భీమదేవరపల్లి ఆధ్వర్యం లో నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. రీజినల్ చైర్ పర్సన్ గజ్జెల పద్మజ మాట్లాడుతూ .. విద్యార్థినులు అందరూ కూడా కష్టపడి కాకుండా ఇష్టపడి చదువుకోవాలి అన్నారు. 10 వ తరగతి లో మొదటి ర్యాంకు సాధించిన వారికి క్లబ్ తరుపున సహాయ సహకారాలు అందజేస్తమన్నారు. లయన్స్ క్లబ్ వారు విద్యార్థులకు నోట్ బుక్స్ అందచేసినందుకు ప్రిన్సిపల్ జ్యోతి సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో జోనల్ ఛైర్మన్ కిరణ్ కుమార్, ప్రెసిడెంట్ ఉప్పుల ప్రవీణ్, చార్టర్ ప్రెసిడెంట్ కాశిరెడ్డి ఆదిరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ గుడికందుల కిషోర్, ప్రధాకార్యదర్శి మోర కుమార్, ఉడుత శ్రీనాథ్, రమేష్, గోపాల్ రెడ్డి, ఊసకోయిల ప్రకాష్, అధ్యాపక బృందం,విద్యార్థులు పాల్గొన్నారు.



## జనవరి 22న అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణ

**వంగర అంబేద్కర్ ప్రతిష్టాపన కమిటీ ఛైర్మన్ సురేష్**

భీమదేవరపల్లి వాయిస్ టుడే డిసెంబర్ 13: హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం మాజీ ప్రధాని పీవీ నరసింహారావు స్వగ్రామం వంగరలో అసంపూర్తిగా నిలిచిపోయిన అంబేద్కర్ విగ్రహ పనులను పూర్తి చేస్తామని అంబేద్కర్ ప్రతిష్టాపన కమిటీ ఛైర్మన్, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ గజ్జల సురేష్ అన్నారు. గురువారం వంగర ఆవిష్కరణ చేయకుండా మిగిలిపోయిన అంబేద్కర్ విగ్రహాన్ని పరిశీలించారు. గ్రామంలో గత ఆరు సంవత్సరాలుగా బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి ముసుగు వేసి ఉండడంతో నూతన వంగర విగ్రహావిష్కరణ కమిటీ ఆధ్వర్యంలో జనవరి 22న తెలంగాణ ఉద్యమకారుడు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మంత్రివర్యులు శ్రీ పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా విగ్రహా విష్కరణ చేస్తామని గజ్జల సురేష్ అన్నారు. విగ్రహావిష్కరణ కోసం పెద్ద ఎత్తున ఎస్సీ ఎస్టీ బీసీ, మైనార్టీలు విగ్రహ ఆవిష్కరణ కోసం కలిసి రావాలన్నారు. గ్రామ ప్రజలు, మండల నాయకులు మేధావులు పార్టీలకు అతీతంగా సహకరించాలని ఆయన పిలుపిచ్చారు. ఈ కార్యక్రమంలో విగ్రహ ప్రతిష్టాపన కమిటీ ఛైర్మన్ గజ్జెల సురేష్, మాజీ సర్పంచ్ నల్లగొనీ ప్రభాకర్. గిన్నరపు సురేష్, మెరుగు శ్రీకాంత్, మాట్ల రాహుల్, గజ్జెల వీరాస్వామి. కనకం హరీష్, రవి, రొడ్డ అజయ్, తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం



గంగాధర, డిసెంబర్ 14 (వాయిస్ టుడే) మహాలక్ష్మి పథకం అమలు చేసి తెలంగాణ మహిళలకు ఉచిత బస్ సౌకర్యం కల్పించిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి గంగాధర మండలం నారాయణపూర్ గ్రామ మహిళలు పాలాభిషేకం చేశారు. గురువారం ఈ సందర్భంగా కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలోని నారాయణపూర్ గ్రామంలోని మహిళలు, నాయకులు, గ్రామ సమైక్య సంఘాలు, వివోలు తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం మహాలక్ష్మి పథకం అమలు చేసి తెలంగాణ మహిళలకు ఉచిత బస్ సౌకర్యం కల్పించినందుకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు అభినందనలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో నారాయణపురం గ్రామ మహిళలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ సమైక్య సంఘం సభ్యులు, వివోలు సుంకే జ్యోతి, నల్ల నిర్మల, వార్డు సభ్యురాలు దీకొండ లక్ష్మి, నాయకులు బత్తిని సత్యనారాయణ, దీకొండ మధు, గుర్రం రాము, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# సీతారాంపూర్‌లోని సర్వేనెంబర్ 71 శిఖం భూమి సర్వే చేసి హద్దులు పెట్టి ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలి

**71 సర్వే నంబర్‌లో అక్రమ రిజిస్ట్రేషన్లు రద్దు చేయాలి**

**వెంటనే అధికారులు స్పందించాలి లేకుంటే ప్రత్యక్ష పోరుకు సిపిఐ సిద్ధం**

**సిపిఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి**

కరీంనగర్ డిసెంబర్ 14(వాయిస్ టుడే)కరీంనగర్ నగరానికి ఆనుకొని ఉన్న సీతా రాంపూర్ డివిజన్ పరిధిలోని వర్క్ షాప్ దగ్గర గల సర్వేనెంబర్ 71 లోని ప్రభుత్వ శిఖం భూమి 13 ఎకరాల 23 గుంటలలో ప్రక్కన ఉన్న భూమి సర్వేనెంబర్ వేసి అక్రమ రిజిస్ట్రేషన్లు చేసుకుంటున్నారని కొంత మంది ప్రజాప్రతినిదుల,అధికారుల, రాజకీయ నేతల

అండదండలతో 71 సర్వేనెంబర్ బై నెంబర్లు వేసి నిర్మాణాలు జరుపుతున్నారని వీటిని వెంటనే కూల్చివేయాలని జిల్లా అధికారులను సీపీఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకట స్వామి ఒక ప్రకటన లో కోరారు ఈ చెరువు శిఖం భూమిలో సగానికి పైగా ఇప్పటికీ భవనాలు నిర్మించారని శిఖం భూమిలో ఎలాంటి నిర్మాణాలు చేపట్టవద్దని ప్రభుత్వ నిబంధనలు చెప్పుతున్నా ఈ భూమికి మున్సిపల్, రెవెన్యూ అధికారులు అనుమతులు ఇచ్చి భవన నిర్మాణాలు చేయించడం చూస్తుంటే నగరంలో కొంత మంది అధికారులు ఎంత అవినీతికి పాల్పడుతున్నారో అర్థమవుతుందని,దాదాపు 100 కోట్ల విలువ చేసే ఈ భూమి పై కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు, రాజకీయ నేతలు, ప్రజా ప్రతినిధుల కళ్ళు పడ్డాయని ఈ మధ్యకాలంలో మున్సిపల్ నుండి ఒక అపార్ట్మెంట్ నిర్మించడం కోసం ప్రయత్నిస్తున్నారంటే ఇందులో ఎంత అవినీతి జరుగుతుందో



అర్థం అవుతుందన్నారు.

సర్వే నెంబర్ 71 శిఖం చెరువు స్థలాన్ని 71/A,71/దీ 71/C అని బై నెంబర్లను సైతం సృష్టించి కొంత మంది రిజిస్ట్రేషన్,రెవెన్యూ, మున్సిపల్, పోలీస్, రాజకీయ నాయకులు,అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు కుమ్మక్కై ప్రభుత్వ స్థలాన్ని కొల్లగొడుతున్నారని ఆక్రోషం వ్యక్తం చేశారు. చెరువు శిఖం స్థలాన్ని ఆక్రమించిన ఆక్రమార్కులపై, అక్రమ నిర్మాణాలు చేపట్టిన వారిపై, కొత్తగా అనుమతులు తీసుకొని నిర్మించాలని చూస్తున్న క్రిమినల్ కేసులు నమోదు చేసి ప్రభుత్వ స్థలాన్ని కాపాడాలని జిల్లా కలెక్టర్ ను,అధికారులను కోరుతున్నామని,లేనిచే సీపీఐ ఆధ్వర్యంలో ఎర్రజెండాలు పాతి పేద ప్రజలకు ఇండ్ల స్థలాల కోసం పంచుతామని మర్రి వెంకటస్వామి తెలిపారు



## పిల్లల్లో అభ్యసనా సామర్థ్యాలు పెంపొందించాలి

### రాష్ట్ర పరిశీలకులు, జాయింట్ డైరెక్టర్ సోమిరెడ్డి

సైదాపూర్ (వాయిస్ టుడే) ఉపాధ్యాయులు స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలను పూర్తిస్థాయిలో వినియోగించుకొని పిల్లల్లో అభ్యసనా సామర్థ్యాలను పెంపొందించాలని ఎఫ్ ఎల్ ఎన్ రాష్ట్ర పరిశీలకులు ఓపెన్ స్కూల్ జాయిన్ డైరెక్టర్ సోమిరెడ్డి పేర్కొన్నారు సైదాపూర్ మండల కేంద్రంలో జరుగుతున్న పాఠశాల కాంప్లెక్స్ సమావేశాన్ని వారు ఆకస్మికంగా సందర్శించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ పాఠశాలల్లో విద్యార్థుల హాజరుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని పూర్తి సంసిద్ధతతో పాఠశాలల్లో పాఠ్యాంశ బోధన జరగాలన్నారు. తెలుగు ఆంగ్ల భాషల్లో నైపుణ్యాలను పెంపొందించుకునేందుకు గ్రంథాలయాలను సమగ్రంగా వినియోగించుకోవాలన్నారు. సమయసారిణిలో విధిగా లైబ్రరీ పీరియడ్ కేటాయించాలని విద్యార్థులకు సులభతరంగా పాఠాలు అర్థమయ్యేలా టిఎల్ఎం ను వినియోగించుకోవాలన్నారు. ప్రతిరోజు తరగతి గది నూతనంగా, ఉత్తేజపూరితంగా ఉండేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని, పేరెంట్ టీచర్ సమావేశాల్లో విద్యార్థుల ప్రగతిపై చర్చించాలన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి మండల నోడల్ అధికారి కట్టా రవీంద్ర చారి, గొడిశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఎల్. సత్యనారాయణ, డైట్ సిపిడి రిసోర్స్ పర్సన్ ఎన్ శ్రీధర్ మండల రిసోర్స్ పర్సన్లు సోరుపాక ఐలయ్య, జి. రత్నాకర్ రెడ్డి వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు



## జుక్కల్ ఎమ్మెల్యేను సన్మానించిన తపస్ బృందం

కామారెడ్డి / జుక్కల్ నియోజకవర్గం ప్రతినిధి, డిసెంబర్ 14 ( వాయిస్ టుడే ) కామారెడ్డి జిల్లా : జుక్కల్ నియోజకవర్గం బిచ్కుంద మండల కేంద్రంలో జుక్కల్ నియోజకవర్గ నూతన ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంత రావు ని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) బిచ్కుంద శాఖ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన జుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యే ని శాలువాతో సన్మానించి వారికి భరతమాత చిత్రపటాన్ని అందించారు.

ఈ కార్యక్రమంలో తపస్ జిల్లా ఉపాధ్యక్షులు రచ్చ శివకాంత్, తపస్ బాన్సువాడ డివిజన్ కార్యదర్శి ఎన్నావార్ రాజకుమార్, తపస్ మండల అధ్యక్షులు ఎం సంజయ్, మండల ప్రధాన కార్యదర్శి ముత్యాల సందీప్, మండల సభ్యులు భీం రావు, ఆర్టిస్ట్ రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## "317 జీవో, సిపియస్ రద్దు చేయాలి"

### జుక్కల్ ఎమ్మెల్యేకు తపస్ వినతి పత్రం

కామారెడ్డి / జుక్కల్ నియోజకవర్గం ప్రతినిధి, డిసెంబర్ 14 ( వాయిస్ టుడే ) కామారెడ్డి జిల్లా : జుక్కల్ నియోజకవర్గం బిచ్కుంద మండల కేంద్రంలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) బిచ్కుంద మండల శాఖ నూతనంగా ఎన్నికైన జుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు ని కలిసి వీలైనంత త్వరగా 317 జీఓ రద్దు పరిచి బాధిత ఉపాధ్యాయులను సొంత జిల్లాలకు పంపాలని, %జూా% రద్దు పై పదోన్నతులు బదిలీలు చేపట్టాలని, %ఖ+దీఎ%, సమగ్ర శిక్షలో పనిచేస్తున్న ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని విద్యా రంగ సమస్యల పైన ఎమ్మెల్యేకి తపస్ తరపున మెమోరండం ఇవ్వడం జరిగింది. ఈ అంశంను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి చొరవ తీసుకోవాలని విన్నవించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తపస్ జిల్లా ఉపాధ్యక్షులు రచ్చ శివకాంత్, తపస్ బాన్సువాడ డివిజన్ కార్యదర్శి ఎన్నావార్ రాజకుమార్, తపస్ మండల అధ్యక్షులు ఎం సంజయ్, మండల ప్రధాన కార్యదర్శి ముత్యాల సందీప్, మండల సభ్యులు సత్య, భీం రావు, తదితరులు పాల్గొన్నారు.ద

## అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు శుభాకాంక్షలు తెలియజేసిన జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతరావు

కామారెడ్డి / జుక్కల్ నియోజకవర్గం ప్రతినిధి, డిసెంబర్ 14 ( వాయిస్ టుడే ) కామారెడ్డి జిల్లా : జుక్కల్ నియోజకవర్గం తాండూర్ నియోజకవర్గంలో పుట్టి అత్యున్నత స్థానంలో ( స్పీకర్ ) ఉండడం చాలా సంతోషమని గురువారం అసెంబ్లీలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కు, మీరు ఎంపీటీసిగా, ఎంపీపీగా, ఎమ్మెల్యేగా, మంత్రిగా ఎన్నో పదవులు చేశారని, మీకు ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు ప్రతి ఒక్కరికి, తెలంగాణ శాసనసభ స్పీకర్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన గడ్డం ప్రసాద్ కి శుభాకాంక్షలు తెలియజేస్తున్న జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావు, ముఖ్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు అని అన్నారు.



# పట్టుదలతో దివ్యాంగులు అన్ని రంగాలలో రాణించాలి: కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

### భవిత సెంటర్‌లోనీ దివ్యాంగులకు ప్రత్యేక సదరం క్యాంపు ఏర్పాటుకు చర్యలు



పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ డిసెంబర్ 14(వాయిస్ టుడే) పట్టుదలతో ముందడుగు వేసి దివ్యాంగులు అన్నీ రంగాలలో రాణించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ గ్రౌండ్ లో జిల్లా మహిళా, శిశు దివ్యాంగుల, వయో వృద్ధుల, ట్రాన్స్ జెండర్ల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని 10 నుండి 16 సంవత్సరాల లోపు వయసు, 17 నుండి 35 సంవత్సరాల వయసు గల దివ్యాంగులకు వేరు వేరుగా నిర్వహించిన ఆటల పోటీల ప్రారంభ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని ప్రారంభించారు.

దివ్యాంగ క్రీడా పోటీలలో పాల్గొనేందుకు వచ్చిన దివ్యాంగులతో కలెక్టర్ కాసేపు క్యారం ఆడి సరదగా గడిపారు. భవిత సెంటర్ దివ్యాంగుల కోసం ప్రత్యేక సదరం క్యాంప్ ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సంభందిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, దివ్యాంగుల్లో ఆత్మస్థైర్యం నింపడానికి క్రీడా పోటీలు దోహదపడతా యని, ఎందులోను మేము ఎవరికి తక్కువ కాదని, అన్ని రకాల ఆటల పోటీలలో పాల్గొని నిరూపించాలని అన్నారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న వివిధ ప్రభుత్వ పథకాల క్రింద బ్యాంకు రుణాలు అందించి స్వయం ఉపాధి యూనిట్ల ఏర్పాటుకు అవసరమైన సంపూర్ణ సహకారం అందిస్తామని, దివ్యాంగులు స్వయం ఉపాధి యూనిట్ల ఏర్పాటుకు సంబంధించి ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ సూచించారు.

ఆటల పోటీల అనంతరం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ముగింపు కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జే. అరుణ శ్రీ పాల్గొని ఆటల పోటీలలో గెలుపొందిన దివ్యాంగులకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్, డి.ఆర్.డి. ఓ. శ్రీధర్, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్, జిల్లా విద్యా శాఖ అధికారి డి.మాధవి, జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి ఏ.సురేష్, డి.డబ్ల్యు.ఓ. కార్యాలయ పర్యవేక్షకులు, దివ్యాంగుల ప్రతినిధులు వినయ్ చంద్, రవికిరణ్, స్ఫూర్తి, మనో చేతన, మానసిక వికలాంగుల పాఠశాలలు, సురక్ష విభిన్నవర్గాల ప్రతిభావంతుల సంఘంకు చెందిన దివ్యాంగులు, సి.డి.పి. ఓ.లు, సూపర్వైజర్లు, సంభందిత అధికారులు, దివ్యాంగులు, పాల్గొన్నారు.



## పిట్లంలో అంగరంగ వైభవంగా జరిగిన అయ్యప్ప స్వామి శోభాయాత్ర

కామారెడ్డి / జుక్కల్ నియోజకవర్గం ప్రతినిధి, డిసెంబర్ 14 ( వాయిస్ టుడే ) కామారెడ్డి జిల్లా : జుక్కల్ నియోజకవర్గం పిట్లం మండల కేంద్రంలో గురువారం హరిహర పుత్ర అయ్యప్ప స్వామి శోభయాత్ర అంగరంగ వైభవంగా పురవీధుల గుండా ఘనంగా విగ్రహాన్ని ఊరేగించారు. ఓం స్వామియే శరణమయ్యప్ప, శరణమయ్యప్ప అనే నినాదాలతో పిట్లం మండల కేంద్రం మార్మోగింది.ఈ కార్యక్రమంలో పుట్నాల భగవాన్ గురుస్వామి దంపతులు, మణికంఠ స్వాములు, గంట స్వాములు, గురు స్వాములు, సివిల్ స్వాములు, అయ్యప్ప స్వామి దేవాలయం కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## ఆర్ కె ఇంజనీరింగ్ కళాశాలలో పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

వాయిస్ టుడే బోధన్: పట్టణంలో గురువారం బోధన్ పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు గురువారం బోధన్ పట్టణంలోని ఆర్ కె ఇంజినీరింగ్ కళాశాలను పరిశీలించారు. సమీప భవిష్యత్తులో జరుగనున్న లోక్ సభ ఎన్నికలను పురస్కరించుకుని ఎన్నికల సంఘం మార్గనిర్దేశం మేరకు జిల్లా యంత్రాంగం ఏర్పాట్లపై దృష్టి సారించింది ఇందులో భాగంగా ఓట్ల లెక్కింపు ఎన్నికల సామాగ్రి పంపిణీ ఈవీఎం లను భద్రపరిచేందుకు స్ట్రాంగ్ రూమ్ వంటి వాటికి అనువుగా ఉన్న కేంద్రాలను పరిశీలించేందుకు వీలుగా అదనపు కలెక్టర్ పి యాదిరెడ్డితో కలిసి కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ఆర్ కె ఇంజనీరింగ్ కళాశాలను సందర్శించారు. రవాణా పార్కింగ్ సదుపాయాలతో పాటు భద్రతాపరమైన అంశాలను పరిశీలన జరిపారు నిజామాబాద్ పార్లమెంట్ సెగ్మెంట్ పరిధిలోని మొత్తం ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించిన కౌంటింగ్ స్ట్రాంగ్ రూమ్ ల కోసం అనువైన గదులను ప్రాథమికంగా పరిశీలించారు తన వెంట ఉన్న అధికారులను కళాశాల యాజమాన్యం ప్రతినిధులను వివరాలు అడిగి తెలుసుకున్నారు క్షేత్రస్థాయిలో మరింత క్షుణ్ణంగా కళాశాల భవనాలను పరిశీలించి సమగ్ర వివరాలతో నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు కలెక్టర్ వెంట బోధన్ తహసీల్దార్ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## రిలయన్స్ ఆద్వర్యంలో ఖంబాపూర్‌లో కూరగాయల సాగు మరియు యాజమాన్య పద్ధతులపై అవగాహన



కామారెడ్డి / జుక్కల్ నియోజకవర్గం ప్రతినిధి, డిసెంబర్ 14 ( వాయిస్ టుడే ) కామారెడ్డి జిల్లా : జుక్కల్ నియోజకవర్గం కామారెడ్డి వారి రిలయన్స్ ఆద్వర్యంలో పిట్లం మండలంలోని ఖంబాపూర్ గ్రామంలో కూరగాయల సాగు మరియు యాజమాన్య పద్ధతులపై అవగాహన , సాంకేతికతపై శిక్షణ కార్యక్రమం మరియు క్షేత్ర సందర్శన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా రిలయన్స్ ఫౌండేషన్ జిల్లా అధికారి రాజు మాట్లాడుతూ.... సమగ్ర వ్యవసాయ పద్ధతుల పైన సమగ్రంగా వివరించారు. రైతులు రసాయన పద్ధతులు తగ్గించి పర్యావరణ అనుకూల పద్ధతులు పాటించాలి అని తెలియజేశారు మరియు జీవ సంబంధిత ఎరువులైన అజటో బ్యాక్టర్, %ూాదీ, చీుఅశీ ఖతీము, చీుఅశీ ణూా,ాంవబుంశీ వీశీఱుం, ుతీఱఛష్ట్రశీ ణవతీఎ్ఱ ఎఱతీఱఆఱ, ఔూర్వ ణవ జశీఎజూశీంవతీ%, రైజోబియం వంటిని వాడటం వలన వాతావరణ కాలుష్యం జరగకుండా, పంట అభివృద్ధికి ఏ విధంగా దోహద పడతాయి అన్న అంశాల గురించి వివరించారు. రిలయన్స్ ఫౌండేషన్ జిల్లా అధికారి శ్వేత మేడం మాట్లాడుతూ రైతులు వివిధ రకాల జీవనోపాధిని ఏర్పరచుకునేందుకు రిలయన్స్ ఫౌండేషన్ సహకరిస్తుంది అని , పడి పశువులు , గొర్రెల పెంపకం, నాటు కోళ్లు పెంపకం , కూరగాయల పెంపకం లాంటి వివిధ రకాల ఉపాధి కల్పించే వ్యాపారాలు నిర్వహించేలా రైతులకు సపోర్ట్ అందిస్తున్నామని తెలియజేయడం జరిగింది. రైతులు భూసార పరీక్షల ద్వారా అందించిన ఫలితాల ప్రకారం ఎరువులు వేసుకోవాలని తెలిపారు. అధికంగా ఎరువులు ఉపయోగించడం ద్వారా భూసారం దెబ్బతింటుందని, రైతు సేంద్రీయ ఎరువులు ఉపయోగించి భూసారాన్ని కాపాడుకోవాలని సూచించారు. అదేవిధంగా రైతులకు యాజమాన్య పద్ధతులు పైన సలహాలు ఇవ్వటం జరిగింది.

అనంతరం వివిధ గ్రామాల రైతులు తమ విజయ గాథలు, తమ సమస్యలు , పెట్టుబడి ఖర్చులు వివరాలు , లాభాల వివరాలు , మార్కెటింగ్ సదుపాయాల పై వివరంగా చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రిలయన్స్ ఫౌండేషన్ జిల్లా అధికారి రాజు సార్ , శ్వేత మేడం , గ్రామ సర్పంచ్ కవిత ప్రమోద్ , ఉప సర్పంచ్ సాయి గోండ , గ్రామ పంచాయతి కార్యదర్శి తుకారాం , మరియు అడ్లుర్ ఎల్లారెడ్డి %ూాజూ% చైర్మన్ సదాశివ , రిలయన్స్ ఫౌండేషన్ ప్రతినిధులు సాయికుమార్ , జైల్ సింగ్ మరియు వివిధ గ్రామాల రైతులు, గ్రామ పెద్దలు పాల్గొనడం జరిగింది.

## గ్రీన్ స్లో స్వచ్ఛంద సంస్థ సహకారంతో విద్యార్థులకు బ్యాగులు పాదరక్షలు పంపిణీ



వాయిస్ టుడే బోధన్: ఎడిపల్లి మండలంలో గురువారం తెలుగు మీడియం హై స్కూల్ విద్యార్థులకు బ్యాగులు పాదరక్షలు పంపించేశారు పేద విద్యార్థులకు గ్రీన్ స్లో స్వచ్ఛంద సంస్థ సహకారంతో ఎంతో పంపిణీ జరిగింది విద్యార్థులకు అనంతరం పలువురు జిల్లా నాయకులు పి ఆర్ టి యు ఆధ్వర్యంలో సన్మాన పూలమాలేసి సీటు తినిపించి శాలువా కప్పి జిల్లా మండల పిఆర్టియు నాయకులు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పి ఆర్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి ఇల్తపు శంకర్ పత్రిక సంపాదక సభ్యులు జలంధర్ సమన్వయ కమిటీ అధ్యక్షులు మురళి ప్రచార కమిటీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి బోధన్ డివిజన్ అధ్యక్షుడు అబెల్లీ శంకర్ మండల రాష్ట్ర నాయకులు సాయిలు శ్రీనివాస్ రెడ్డి గోపాలకృష్ణ నరసయ్య హనుమాన్లు ఫరీద్ వేణు మజారుద్దీన్ గంగా కిషన్ నూర్జహాన్ బేగం మండల పాఠశాల ఉపాధ్యాయుల విద్యార్థులు పాల్గొన్నారు.

## జాన్కంపేట గ్రామంలో నిరుపేదలు పేదలు నివసిస్తున్న గుడిసెల్లో కరెంటు ఇవ్వాలని నిజాంబాద్ ఎస్సీ సి పి ఎం జిల్లా బృందం వినతిపత్రం

వాయిస్ టుడే బోధన్: ఎడపల్లి మండలంలోని జానకంపేట గ్రామంలో గురువారం సుమారు పది సంవత్సరాల నుండి అక్కడనే గుడిసెలు వేసుకొని వివాహం చేస్తున్న వారికి నవంబర్ నెలలో కరెంటు కట్ చేసినందున నిజాంబాద్ జిల్లా ఎస్సీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రజెంట్ గ్రామంలో ఎడపల్లి సి పి ఎం పార్టీ మండల కార్యదర్శి జనగం గంగాధర్ మాట్లాడుతూ 9 నెలలు కరెంటు బిల్లు కట్టిన కరెంటు బిల్లు చెల్లించిన కూడా కావాలని కరెంటు కట్ చేయడం వల్ల జిల్లాల ఎస్సి కి కలవడం జరిగింది ఎస్సీ వెంటనే స్పందించి ఏఈ మీ వద్దకు పంపిస్తా ఇన్ఫోర్ చేపిస్తా అని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో జనకంపేట్ నిరుపేదలు గుడిసెలవాసి బాలు బి లక్ష్మి మీ సాయమ్మ కొండలు తదుపరు పాల్గొన్నారు.



వాయిస్ టుడే
హైదరాబాద్
శుక్రవారం, 15 డిసెంబరు, 2023

# తలసేమియా చిన్నారుల ప్రాణాలను కాపాడడానికి కదిలిన కామారెడ్డి జిల్లా రక్తదాతలు

**149 యూనిట్ల రక్త సేకరణ..**

**రక్తదాతలు అందరికీ కృతజ్ఞతలు తెలియజేసిన ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు**




కామారెడ్డి జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 14 (వాయిస్ టుడే) కామారెడ్డి జిల్లా కేంద్రంలోని కర్షక్ బి.ఎడ్ కళాశాలలో తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారులను ప్రాణాలను కాపాడడం కోసం నిర్వహించిన మెగా రక్తదాన శిబిరం విజయవంతమైందని జిల్లా వ్యాప్తంగా ఉన్న రక్తదాతలు మానవతా దృక్పథంతో ముందుకు వచ్చి రక్తదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన జిల్లా పంచాయతీ అధికారి సాయిబాబా, 290 సార్లు రక్తదానం చేసి ప్రపంచ రికార్డును నెలకొల్పిన సంపత్ కుమార్ లు మాట్లాడుతూ మెగా రక్తదాన శిబిరం ద్వారా 148 యూనిట్ల రక్తాన్ని సేకరించడం అంటే సాధారణ విషయం కాదని, కామారెడ్డి జిల్లా రక్తదాతలు అంటే తెలంగాణ రాష్ట్రానికి ఆదర్శంగా నిలిచారని, వందలాదిగా రక్తదాన శిబిరాలను నిర్వహిస్తూ,ఆపదలో ఉన్నవారికి సకాలంలో రక్తాన్ని అందిస్తూ,వేలాది మంది ప్రాణాలను కాపాడుతున్న ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు ను మరియు వారి బృందాన్ని అభినందించడం జరిగింది. సంవత్సరం కాలంలోనే 1900 యూనిట్ల రక్తాన్ని తలసేమియా చిన్నారులకు అందించి సామాజిక సేవలో రికార్డును నెలకొల్పారని అన్నారు.రక్తదానం చేసిన రక్తదాతలకు ప్రశంసా పత్రాలను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షుడు డాక్టర్ వేదప్రకాష్,కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రషీద్,ఉపాధ్యక్షులు జమీల్ హైమద్,డాక్టర్ పుట్ల అనీల్,కిరణ్ సలహాదారులు వెంకటరమణ, కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి,రెడ్ డ్రాప్ నిర్వాహకులు రెహమాన్,ఆర్కే విద్యాసంస్థల సీఈవో జైపాల్ రెడ్డి,నవీన్,సందీపనీ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సాయిబాబా,ఎస్ఆర్ కె డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ తిరుపతి రెడ్డి,అధ్యాపకులు నవీన్, మురళి,దేవయ్య అంజల్ రెడ్డి లు పాల్గొనడం జరిగింది.



## ధర్మారం డబుల్ బెడ్ రూంలో వాటర్ ట్యాంక్ దొంగతనం

వాయిస్ టుడే బోధన్: ఎడపల్లి మండలం ధర్మారం గ్రామంలో గురువారం డబుల్ బెడ్ రూమ్ నుండి కొన్ని రోజులక్రితం గాలివీచడంతో స్లాబులపై ఉన్న ట్యాంకర్ రన్ని కింద పడడంతో ఎమ్మెస్ ఫారం గ్రామానికి చెందిన కొందరు టిఆర్ఎస్ నాయకులు అలాగే షకీల్ అనుచరులు దొంగతనముగా రాత్రి గాని పగటిపూట గాని వాటిని ఎత్తుకుపోతున్న రూ కాబట్టి కాబట్టి పోలీస్ శాఖ వారు పట్టించుకోవాలని ఎడపల్లి మండలం ధర్మారం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుందు నర్సయ్య నాయకులు గాని ఎవరు పట్టించుకోవడం లేదని గ్రామంలో గల బీద కుటుంబాలకు చెందిన 30 మంది తమ వ్యక్తాన్ని మాకు తెలియపరుస్తున్నారు కాబట్టి దయచేసి పోలీస్ శాఖ ఏ పార్టీకి సంబంధించిన నాయకులు గానీ అందరూ నిరుపదుల కోసం పనిచేయాలని కోరుతున్నాము సుందు నర్సయ్య గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధర్మారం ఎడపల్లి పోలీసు ఫిర్యాదు ఇవ్వడం జరిగింది.



## కబ్జా కోరుల్లా చేతులలో ప్రభుత్వ భూములు

**భూములు నిరుపేదలకు చెందాలి.. పట్టించుకోని అధికారులు**

రాజంపేట్ (వాయిస్ టుడే) డిసెంబర్ 14: రాజంపేట్ మండల కేంద్రంలో ప్రభుత్వ భూములు కబ్జా కోరుల్లా చేతుల్లో ఉన్నాయి.కబ్జాదారుల చేతిలో ఉన్న భూములు నిరుపేదలకు పంచాలని రాజంపేట్ గ్రామ వార్డ్ సభ్యులు కొప్పుల నరేష్ అన్నారు. మండలకేంద్రంలో యువకులతో కలసి విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాజంపేట్ మండలకేంద్రంలోని సర్వే నంబర్ 575,576,579 లో గల అనేక భూములను గ్రామానికి చెందిన బడా నాయకులు అక్రమంగా భూములను కబ్జా చేశారాని, అధికారులు వారిపై చర్యలు తీసుకోవడం లేదని మండిపడ్డారు. రాజంపేట్ గ్రామ శివారులో బోరుగడ్డ ప్రాంతంలో అనేక భూములు కబ్జాలకు గురియ్యాయని అధికారులకు ఎన్ని సార్లు విన్నవించిన చర్యలు తీసుకోవడం లేదని అన్నారు.కబ్జాదారుల చేతులోని భూములు నిరుపేదలకు దక్కెవరకు పోరాటం చేస్తామని దీనికి ప్రజలు, యువకులు,నాయకులు, ప్రజాప్రతినిధులు సహకరించాలని తెలిపారు.శ్రీ వెంకటేశ్వర ఆలయ భూములు,సంగమేశ్వరా ఆలయ భూములు కబ్జాకు గురువుతున్నాయని గ్రామ ఆస్తులు కాపాడుకోవలిసిన బాధ్యత మనపై ఉన్నదని అన్నారు.నేటి నుండి మండలకేంద్రంలో రోజువారీ కార్యాచరణ ప్రకటించి శాంతి యుతంగా నిరసన కార్యక్రమాలు చేపడుతామని అన్నారు. వందల ఎకరాల గల భూములు కొంతమంది చేతులో ఉన్నాయని వాటిని స్వాధీనం చేసుకొని పేదలకు పంచిపెట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు పాల్గొన్నారు.



## మానవత్వం మంటలో కలిసిపోయేలా అమానుష ఘటన ఆడపిల్లను చంపేసిన గుర్తు తెలియని వ్యక్తులు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి ( వాయిస్ టుడే) కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ మండలంలోని భూంపల్లి గ్రామ శివారులో ఆడపిల్లను కాల్చి చంపిన గుర్తు తెలియని వ్యక్తులు సదాశివనగర్ సిఐ రామన్ తెలిపిన వివరాలు ప్రకారం భూంపల్లి గ్రామ సమీపంలో గుర్తుతెలియని వ్యక్తులు గ్రామ శివారులో ఆడపిల్లను అతి దారుణంగా కాల్చి వేసి చంపడం జరిగిందని దీనిపై సదాశివ నగర్ సిఐ రామన్ వివరణ కొరగా ఆమె 18 నుండి 20 వయస్సు ఉంటుందని అన్నారు సదాశివ నగర్ సిఐ రామన్ ఎస్సై రాజు క్లూస్ టీం ఆధారాలు స్వీకరిస్తున్నామని వారు పేర్కొన్నారు ఎట్టి పరిస్థితిలోనైనా నిందితులను వదిలి పెట్టేది లేదని చట్టరీత్య చర్యలు తీసుకుంటున్నారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సదాశివ నగర్ సిఐ రామన్ వెల్లడించారు.

## కొనసాగుతున్న బడిబయట పిల్లల గుర్తింపు సర్వే

తొర్రూరు, డిసెంబర్ 14(వాయిస్ టుడే): విద్యాశాఖ ఆధ్వర్యంలో కొనసాగుతున్న బడి బయట పిల్లల గుర్తింపు సర్వే మండల వ్యాప్తంగా కొనసాగుతోంది. గురువారం మండలంలోని నాంచారి మడూరు, గుడిబండ తండా, సోమారం తదితర గ్రామాల్లో బడిబయట పిల్లల గుర్తింపు సర్వే నిర్వహించారు. సీఆర్పీ వీణ మాట్లాడుతూ... గ్రామాల్లో బడి బయట ఉన్న పిల్లలను గుర్తించే ప్రక్రియను చేపడుతున్నామని, సర్వేలో బడి బయట ఉన్న 6 నుంచి 14 ఏండ్ల వరకు, 15 నుంచి 19 ఏండ్ల వరకు పిల్లలను గుర్తించి విద్యాశాఖ అధ్వర్యంలో రూపొందించిన ప్రబంధ్ పోర్టల్‌లో వివరాలు నమోదు చేయనున్నామన్నారు.బడి బయట పిల్లలను గుర్తించి సమీప ప్రభుత్వ పాఠశాలలో చేర్పిస్తామని పేర్కొన్నారు. బడీడు పిల్లలను బడిలో చేర్పించడమే లక్ష్యమని, 2024 జనవరి 10 వరకు సర్వే కొనసాగుతుందన్నారు. ఈ సర్వేలో సీఆర్పీలు కల్పన, రాధిక,భాస్కర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## అభివృద్ధి పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయండి: బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్ భాషా

**మహానగరంలో పలు ప్రాంతాల్లో కొనసాగుతున్న అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలన**



గ్రేటర్ వరంగల్, డిసెంబర్ 14 ( వాయిస్ టుడే ప్రతినిధి) గ్రేటర్ వరంగల్ లో పలు ప్రాంతాల్లో కొనసాగుతున్న అభివృద్ధి పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని జి డబ్ల్యూ ఎం సి కమిషనర్ షేక్ రిజ్వాన్ భాషా అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన గ్రేటర్ వరంగల్ పరిధిలోని పలు పథకాల కింద కొనసాగుతున్న అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి సమర్ధవంతంగా త్వరితగతిన పూర్తి చేయుటకు అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన భద్రకాళి చెరువుపై స్మార్ట్ సిటీ పథకం కింద 70 కోట్ల రూపాయల వ్యయంతో చేపడుతున్న బండ్ సుందరికరణ పనులను పురోగతి పరిశీలించి పాట్ వే, సైకిల్ ట్రాక్, గజిబో గ్రీనరీ తదితర పనులను వచ్చే జనవరి చివరి నాటికి పనులు పూర్తి చేయాలని ఆదేశించారు.

పోతన రోడ్ ఆజార హాస్పిటల్ వద్ద నిర్మిస్తున్న టు వెంటే డ్రైన్ పనులను కమిషనర్ పరిశీలించి సకాలంలో పూర్తి చేయాలన్నారు. నయీమ్ నగర్ ప్రధాన వారిపై నిర్మించనున్న కల్వర్టు నిర్మాణాన్ని నేషనల్ హైవే అధికారుల సమన్వయంతో చేపట్టేలా చర్యలు తీసుకోవాలన్నారు. జవహర్ నగర్ 3 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న జవహర్ నగర్ బ్రిడ్జి పనుల పురోగతిని కూడా ఈ సందర్భంగా కమిషనర్ పరిశీలించి పనుల్లో వేగం పెంచాలన్నారు. హనుమకొండలో 9 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ వెజ్ నాన్ వెజ్ మార్కెట్ పరిశీలించి, ఇప్పటివరకు 50 శాతం పూర్తయ్యాయని మిగతా పనులను పూర్తి చేయాలన్నారు. ఖాజీపేట, ఎన్ఐటి జంక్షన్ లను ఈ సందర్భంగా కమిషనర్ పరిశీలించి జంక్షన్ల విస్తరణకు వెంటనే చర్యలు చేపట్టాలని పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. కమిషనర్ వెంట బల్దియా ఎస్ఈలు ప్రవీణ్ చంద్ర, కృష్ణారావు, సి హెచ్ ఓ శ్రీనివాస్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు రాజయ్య, శ్రీనివాసరావు, సంజయ్ కుమార్, స్మార్ట్ స్మార్ట్ సిటీ పీఎంఈ ఆనందోలేటి, డి ఈ లు ఏఈలు, గుత్తేదారులు తదితరులు ఉన్నారు.

## డ్రైనేజీ కాలువలో పసికందు మృతదేహం

తొర్రూర్, డిసెంబర్ 14(వాయిస్ టుడే): తల్లి పొత్తిళ్లలో నిద్రించాల్సిన ఆ పసికందు మురుగు కాలువ పాలైంది. ఏ తల్లికి భారమైందో కళ్లు కూడా పూర్తిగా తెరవకుండానే అందరికీ దూరమైంది. డ్రైనేజీలో శిశువు మృతదేహం లభ్యమైన ఘటన వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే..తొర్రూర్ పట్టణ%శీ% లోని పెద్ద చెరువు సమీపంలో ఒక గుర్తు తెలియని ఒక రోజు వయసుగల మగ శిశువు చనిపోయి డ్రైనేజీలో పడి ఉందనే సమాచారంపై వెళ్లి ఐసిడిఎస్ మున్సిపాలిటీ సిబ్బంది తో కలిసి పరిశీలించి అట్టి మృతదేహము సుమారు ఏడు నెలల నుండి తొమ్మిది నెలలు గర్భంలో ఉండి పుట్టుకతోటే చనిపోయినట్లుగా బొడ్డు పేగు తో సహా మాయ కలిగి ఉన్నాడు కేసు నమోదు చేసి అట్టి మృతదేహమును పోస్టుమార్టం పంపి తగు దర్యాప్తు చేయడం జరుగుతుందని ఎస్ఐ రాంజీ నాయక్ తెలిపినారు.



## అక్షర జ్ఞానం కోసం లక్ష్మీ సరస్వతీ పూజ H.M రాయి పెల్లి యాకయ్య

తొర్రూర్, డిసెంబర్ 14(వాయిస్ టుడే): కొమ్మనపల్లి ప్రాథమిక పాఠశాల లో అక్షర జ్ఞానం కోసం లక్ష్మీ సరస్వతి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాయి పెల్లి యాకయ్య ఉపాధ్యాయులతో కలిసి సరస్వతీ మాతకు పసుపు కుంకుమ సమర్పించి అగరు బత్తీలు వెలిగించిహారతి ఇచ్చి కొబ్బరికాయ కొట్టి ఓంకారం పై దీ పాలు వెలిగించారుపిల్లలంతా సరస్వతి ని పూజించి గాయత్రి మంత్రం జపిస్తూ ఓంకార నాదం చేస్తూ గురువులచే ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు రాయి పెల్లి. యాకయ్య గారు మాట్లాడుతూ చీకటి అనే అంధకారాన్ని దీపము తన వెలుగు ద్వారా పార ద్రోలినట్లు అజ్ఞానం అనే చీకటిని అక్షరం అనే జ్ఞానం ద్వారా పారద్రోలి సమాజంలో వెలుగు నింపవచ్చని అన్నారు ఈ అక్షర యజ్ఞంలో విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు మరియు సమాజంలోని పెద్దలు యువత పాత్ర చాలా కీలకమైనదని అందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని అన్నారు ఈ కార్యక్రమాన్ని ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా పంటలన్నీ ఇంటికి వచ్చి అందరూ సంతోషంగా ఉండే సమయంలో జరుపుతామని అన్నారు. పిల్లలు బాగా చదువుకొని పాఠశాలకు, తల్లిదండ్రులకు ,గ్రామానికి కీర్తి ప్రతిష్టలు తీసుకు రావాలని సర్పంచ్ పాడ్య. రమేష్ అన్నారుపాఠశాలలో రంగు రంగుల పూల మధ్య దీపాలు పిల్లలకు ఎంతో సంతోషాన్ని, ఆనందాన్ని కలిగించింది అనంతరం పిల్లలు ఉపాధ్యాయులు కలిసి నృత్యాలు చేశారు,పాటలు పాడారు ఈ సందర్భంగా పిల్లలకు స్వీట్లు పంచి పెట్టారుఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఏగురుస్వామి చాట్ల. దామోదర్, సునీత ,జ్యోతి, గమ్మి మరియువిద్యార్థులు పాల్గొన్నారు

## అసెంబ్లీ స్పీకర్‌కు శుభాకాంక్షలు తెలిపిన పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి...



హైదరాబాద్, డిసెంబర్ 14(వాయిస్ టుడే) తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గా గడ్డం ప్రసాద్ కుమార్ ను ప్రకటించిన ప్రోటెం స్పీకర్ అక్బరుద్దీన్ ఓవైసీ.స్పీకర్ గా ఎన్నికైనందుకు సిఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పలువురు మంత్రులు,ఎమ్మెల్యేలు ప్రసాద్ కుమార్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.స్పీకర్ కుర్చీలో కూర్చొబెట్టిన సిఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అందులో భాగంగానే స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కు శుభాకాంక్షలు తెలిపిన పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి....

# బ్యాంకర్ లు నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవాలి

**బల్దియా అదనపు కమిషనర్ అనిసుర్ రషీద్..**

**బ్యాంకర్‌లతో సమావేశం....**




వరంగల్ 14 డిసెంబర్, వాయిస్ టుడే ప్రతినిధి : బ్యాంకర్ లు నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవాలని బల్దియా అదనపు కమిషనర్ అనిసుర్ రషీద్ అన్నారు. గురువారం బల్దియా ప్రధాన కార్యాలయం లోని కౌన్సిల్ హాల్లో బ్యాంకర్లతో ఏర్పాటు చేసిన సమావేశంనకు అదనపు కమిషనర్ హాజరై తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ మాట్లాడుతూ పిఎం స్వానిధి పథకం లో భాగం గా ప్రభుత్వం గతం లో బల్దియా కు సూచించిన లక్ష్యాన్ని చేరుకొని దేశం లోనే ప్రత్యేక గుర్తింపు పొందడం జరిగిందని,కార్యక్రమ కొనసాగింపుగా ఇటీవల అదనం గా మరో 6 వేల మంది స్ట్రీట్ వెండర్లను గుర్తించి వారికి రుణాలు అందించాలని ఆదేశించిన నేపధ్యం లో బ్యాంకర్లు వారికి అందజేసిన నిర్దేశిత లక్ష్యాలను ఈ నెల చివరి లోగా చేరుకోవాలని, ఎస్ హెచ్ జీ మహిళా సంఘాలకు బ్యాంక్ లింకేజీల అందజేత పూర్తి చేయాలని, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు (పి ఎం ఎఫ్ ఎం ఈ)కు దరఖాస్తు చేసుకున్న వారి యూనిట్లు గ్రౌండ్ అయ్యేలా బ్యాంకర్ లు సహకరించాలని ఈ సందర్భం గా అదనపు కమీషనర్ బ్యాంకర్ లకు సూచించారు. ఇట్టి కార్యక్రమం లో ఎల్ డి ఎం హవేలీ రాజు,డి పి ఎం లు అనిత,సరిత,డి ఎం సి రేణుక,టి ఎం సి రమేష్, ఏ పి ఎం లు తదితరులు పాల్గొన్నారు.

# 2 రోజుల్లోనే 2 గ్యారెంటీలు అమలు చేసిన ఘనత రేవంత్ దె

## ఓడిన గెలిచిన ప్రజల మధ్యనే ఉంటాం... గడీల పాలన పోయి ప్రజల పాలన వచ్చింది : మాజీ మంత్రి షబ్బీర్ అలీ

కామారెడ్డి బ్యూరో డిసెంబర్ 14 (వాయిస్ టుడే) కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానం ప్రకారము ప్రభుత్వాన్ని చేపట్టిన రెండు రోజులకే రెండు వాగ్దానాలను నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దక్కుతుందని మాజీ మంత్రి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మండలి మాజీ విపక్ష నేత షబ్బీర్ అలీ అన్నారు.



కామారెడ్డి జిల్లా కేంద్రంలో గురువారము ఏర్పాటుచేసిన కామారెడ్డి నియోజకవర్గ ఆత్మీయ సమ్మేళనంలో ముఖ్యమంత్రి సహోదరుడు కొండల్ రెడ్డితో కలిసి షబ్బీర్ అలీ పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీ చెప్పినట్లుగా తెలంగాణలో దొరల పాలన పోయి ప్రజల పాలన రాబోతుందని రావాలని అన్నట్లుగానే మీ అందరి సహకారంతో తెలంగాణలో ప్రజల పాలన ఏర్పడిందని పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడ్డ తర్వాత పది సంవత్సరాలు టిఆర్ఎస్ అధికారంలో కేసీఆర్ పరిపాలన వల్ల ప్రజలందరూ అష్ట కష్టాలు పడ్డారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన మొదటి రోజే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గడీల పాలనలో ప్రగతి భవన్ కు వేసిన గేట్లు, కంచెలు, బంధకాలన్నీ తొలగించి వేశాడని ఇది ముమ్మాటికి తెలంగాణ ప్రజల పాలన, అని అన్నారు. ఈ ఆత్మీయ సమ్మేళనానికి వచ్చే ముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మాట్లాడానని 15 రోజుల తర్వాత అసెంబ్లీ సమావేశాలు ముగిసిన అనంతరం కామారెడ్డి నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో ఉన్న సమస్యలపై చర్చించి ముఖ్యమంత్రితో భారీ బహిరంగ సభ నిర్వహించి సమస్యలన్నీ పరిష్కరించేందుకు కృషి చేస్తానని. గత టీఆర్ఎస్ పాలనలో కెసిఆర్, కేటీఆర్ లు రాష్ట్రంలో పర్యటిస్తే అనేక ఆంక్షలు పెట్టి వ్యాపార సంస్థలు హొటల్లు మూయించి వేసేవారని కానీ ప్రస్తుతము కాంగ్రెస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి కానీ ఎవరైనా పర్యటిస్తే ఎక్కడ కూడా ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ఎలాంటి ఆంక్షలు కూడా విధించబోమని ఇది ప్రజల ప్రభుత్వం కాబట్టి మేము ప్రజల మధ్యకు స్వేచ్ఛగా వెళ్తామని తెలిపారు. కరడుగట్టిన కాంగ్రెస్ వాదులు కామారెడ్డి ప్రజలు అంతకుముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరుడు కొండల్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని కామారెడ్డి నియోజకవర్గం లోని ప్రజలు కరడు గట్టిన కాంగ్రెస్ వాదులని ఈ నియోజకవర్గ నాయకుడైన షబ్బీర్ అలీ వారి గుండెల్లో ఎప్పుడు ఉంటాడని కామారెడ్డి లోని కాంగ్రెస్ నాయకులకు దమ్ము ధైర్యం ఈ ప్రాంత ప్రజలే అని పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని బతుకమ్మ కుంట ఇందిరా కాలనీ, రాజీవ్ కాలనీ తదితర కాలనీలలో ఎన్నికల సమయంలో నేను పర్యటించినప్పుడు ఇండ్లకు పట్టాలు లేవని సరైన రోడ్లు, త్రాగడానికి నీరు రావడంలేదని రకరకాల వారి బాధలు కన్నులారా చూశానని వారి సమస్యలు నా హృదయాన్ని తాకయని ఆవేదన వ్యక్తం చేశారు. . త్వరలో వారి సమస్యలన్నీ కూడా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి అన్ని సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఎన్నికల సమయంలో 20 రోజులు చక్కటి సహకారాన్ని అందించి సహకరించారని అందుకు మీ అందరికీ కృతజ్ఞతలు తెలిపారు .ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కైలాస్ శ్రీనివాసరావు, మాజీ ఎమ్మెల్యే యూసుఫ్ అలీ, మాజీ ప్రభుత్వ విప్ ఈరవత్రి అనిల్ , మాజీ ఎమ్మెల్సీ అరికెల నర్సారెడ్డి, జిల్లా మహిళా అధ్యక్షురాలు పాక జ్ఞానేశ్వరి, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ, రజిని, పట్టణ అధ్యక్షుడు పండ్లరాజు, మానాల మోహన్ రెడ్డి, రామారెడ్డి జెడ్పిటిసి నా రెడ్డి మోహన్ రెడ్డి, దోమకొండ జడ్పిటిసి తీగల తిరుమల్ గౌడ్, మండల అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి, గడ్డం చంద్రశేఖర్ రెడ్డి, కౌన్సిలర్లు పాత శివ కృష్ణమూర్తి మామిళ్ళ రమేష్, వివిధ మండలాలకు చెందిన మండల అధ్యక్షులు అనంతరెడ్డి , సుతారి రమేష్, చంద్రకాంత్ రెడ్డి, భూమా గౌడ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందించిన దాప్య నికిల్ రెడ్డి



వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా : ఊర్కొండ మండలంలోని రేవల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త సర్వగళ్ల జంగయ్య క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ గురువారం ఉదయం హైదరాబాద్ లోని క్యాన్సర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించారు. మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు అయ్యూబ్ పాష ద్వారా విషయం తెలుసుకున్న జన నేత, పేదల పెన్నిధి, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు, మాధారం సర్పంచ్ ద్యాప నిఖిల్ రెడ్డి , యువసేన ఆధ్వర్యంలో 5000/- తక్షణ ఆర్థిక సహాయం మరియు రేవల్లి గ్రామ కాంగ్రెస్ కమిటీ తరుపున 4000/-మొత్తం 9000/- నగదును కాంగ్రెస్ నాయకులు, యువసేన సభ్యులు జంగయ్య కుటుంబ సభ్యులకు అందజేశారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు అయ్యూబ్ పాష మరియు రేవల్లి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు గెల్వలయ్య, మరియు గ్రామ పెద్దలు ఫరీద్, వెంకటయ్య, పెంటయ్య, ఖలీల్ అహ్మద్, ఖాజా, పరుష రాములు, అర్జున్ రెడ్డి మరియు వార్డు సభ్యులు తారకేశ్ మరియు కాంగ్రెస్ నాయకులు వెంకటయ్య, జంగయ్య, భీమయ్య, కృష్ణయ్య, బాలస్వామి మరియు యువసేన సభ్యులు కృష్ణ, ప్రేమ్, కర్రోళ్ల శివ, కర్రోళ్ల ఆంజనేయులు, మతీన్, జమీల్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు అయ్యూబ్ మాట్లాడుతూ. గత 5 సంవత్సరాలుగా ఊరుకొండ మండలంలోని అన్ని గ్రామాల ప్రజలకు వివిధ సామాజిక సేవా కార్యక్రమాల ద్వారా సహాయం అందిస్తూ, పేద ప్రజల గుండెల్లో నిలిచిపోయారని కాంగ్రెస్ శ్రేణుల గుండెల్లో గుడి కట్టుకున్నార, ని కుటుంబ సభ్యులు ఈ సందర్భంగా నిఖిల్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## జడ్చర్ల ప్రజలకు అండగా ఉంట : మాజీ మంత్రి లక్ష్మారెడ్డి



వాయిస్ టుడే, మహబూబ్ నగర్ జిల్లా : జడ్చర్ల నియోజకవర్గం ప్రజా తీర్పును గౌరవిస్తూ జడ్చర్ల ప్రజలకు అన్నివేళల్లో అండగా ఉంటానని, ఎవరు కూడా అధైర్య పడవద్దని ఈరోజు జడ్చర్ల లో మాజీ మంత్రి స్వగృహంలో ఏర్పాటు చేసిన పార్టీ కార్యకర్తల సమావేశంలో పాల్గొని బీఆర్ఎస్ పార్టీ శ్రేణులకు భరోసా కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకోసం కష్టపడిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు, పార్టీ ఎల్లపుడూ మీ అండగా ఉంటుంది, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, లేకుంటే ప్రతిపక్ష పాత్రలో సమర్థవంతంగా ప్రభుత్వ తీరును ఎండగడుదామని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి వివిధ మండలాల బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## వివాహానికి ఆర్థిక సాయం అందించిన చించోడు అభిమన్యు రెడ్డి



వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా : జడ్చర్ల నియోజకవర్గ రాజాపూర్ మండలంలోని అగ్రహారం పొట్లపల్లి గ్రామానికి చెందిన ఎండి ఖారిం కూతురు జరీనా బేగం వివాహానికి 10,000 రూపాయల ఆర్థిక సహాయం అందించిన బిఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి, యువసేన సభ్యుల ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో దీక్ష భారత రెడ్డి, కావలి శ్రీను, యాదయ్య, యాదగిరి, మహేష్, యాదగిరి, నరసింహ, అరుణ్ కుమార్, శివ చారి, రవి నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## దుబ్బాక శాసన సభ్యునిగా ప్రమాణ స్వీకారం చేసిన కొత్త ప్రభాకర్ రెడ్డి



దుబ్బాక (వాయిస్ టుడే ప్రతినిధి) డిసెంబర్ 14, సిద్దిపేట జిల్లా దుబ్బాక మండల శాసన సభ్యునిగా కొత్త ప్రభాకర్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. కొత్త ప్రభాకర్ రెడ్డి అనే నేను శాసన సభ్యునిగా ఎన్నికైన శాసనం ద్వారా నిర్మితమైన భారత రాజ్యాంగం పట్ల నిజమైన విశ్వాసం విజేత చూపుతానని భారత దేశ సర్వ భూమాదికారాన్ని సమగ్రతను కాపాడుతానని నేను స్వీకరించబోయే కర్తవ్యాన్ని శ్రద్ధ శక్తులతో నిర్వహిస్తానని దైవసాక్షిగా ప్రమాణం చేస్తున్నాను తెలంగాణ శాసన సభ్యుడైన కొత్త ప్రభాకర్ రెడ్డి అనే సభ నివాతారాలను కట్టుబడి ఉంటానని వాటిని అనుసరిస్తానని నేను నా మనస్ఫూర్తిగా ప్రమాణ స్వీకారం చేస్తున్నాను.

### శాసనసభ నూతన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కి

## యాదాద్రి శ్రీ లక్ష్మి నరసింహస్వామి ఆశీస్సులు ఉండాలి

**అసెంబ్లీ సమావేశంలో పాల్గొన్న ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య**



భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- శాసనసభ నూతన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కి యాదాద్రి శ్రీ లక్ష్మి నరసింహస్వామి ఆశీస్సులు ఉండాలని ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య స్వామివారిని కోరారు. గురువారం రోజు అసెంబ్లీ సమావేశాల్లో అలేరు నియోజకవర్గ శాసన సభ్యుడు బీర్ల ఐలయ్య హాజరయ్యారు. ప్రొటెం స్పీకర్ గా ఉన్న అక్బరుద్దీన్ ఒవైసీ అధ్యక్షతన ఏకగ్రీవంగా నూతన మూడవ అసెంబ్లీ స్పీకర్ గా వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్ ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ను ఉద్దేశించి బీర్ల ఐలయ్య మాట్లాడుతూ క్రమశిక్షణ కు మారుపేరుగా ఎన్ఎస్ యూ ఐ, యూత్ నాయకుడిగా, ఎమ్మెల్యే మంత్రిగా సుదీర్ఘ అనుభవం కలిగి అసెంబ్లీ స్పీకర్ గా నియామకం కావడం శుభ దినం అని తెలిపి గడ్డం ప్రసాద్ కుమార్ కి అభినందనలు తెలిపారు. ఆలేరు నియోజకవర్గ ప్రజలల పట్ల శుభాకాంక్షలు తెలుపుతూ, శ్రీ యాదాద్రి లక్ష్మీ నరసింహస్వామి ఆశీస్సులు ఎల్లావేళలా ఉండాలని కోరారు. తల్లి సోనియా గాంధీ తెలంగాణ నాలుగు కోట్ల ప్రజల కోసం పెట్టిన ఆరు గ్యారెంటీ పథకాలను ప్రతి గడపకు చేర్చేందుకు బాధ్యతాయుతంగా పనిచేస్తామని తెలియజేసారు. మా సమస్యలను అసెంబ్లీ లో చెప్పుకునేందుకు అవకాశం ఇవ్వాలని కోరారు. బడుగు బలహీన వర్గం నుండి ఈస్థాయి కి చేరుకున్నందుకు ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు అధికార, ప్రతిపక్షలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## జాతీయ స్థాయి ఖోఖో టెక్నికల్ ఆఫీసర్ గా రూప...



మఖ్తల్ డిసెంబర్ 14 వాయిస్ టుడే ప్రతినిధి : ఈనెల 15 నుండి 18 వరకు కర్ణాటక రాష్ట్రంలోని తిపుతూర్ లో జరుగు జాతీయ స్థాయి సబ్ జూనియర్స్ ఖో ఖో పోటీలకు తెలంగాణ రాష్ట్రం తరపున ఖో ఖో టెక్నికల్ ఆఫీసర్ గా నారాయణపేట జిల్లా, మక్తల్ మండలం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కర్ని పిఈటి, ఖో ఖో ఎన్. ఐ .ఎస్. కోచ్, ఖో ఖో రెఫ్రి టెస్ట్ పాస్ అయిన బి.రూప ఎంపికైనట్లు, తెలంగాణ రాష్ట్ర ఖో ఖో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నాతి కృష్ణమూర్తి ద్వారా నియామక పత్రం అందినట్లు పాఠశాల హెచ్ఎం రఘువీర్ రామోజీ తెలిపారు. పాఠశాల హెచ్ఎం మాట్లాడుతూ మా పాఠశాల పి ఈ టి, బి.రూప, విద్యార్థి శశిరేఖ జాతీయస్థాయి పోటీలకు ఎంపిక కావడం చాలా సంతోషమని ,మా పాఠశాల కీర్తి ప్రతిష్టలు పెంచారని ఆనంద వ్యక్తపరిచారు. జాతీయస్థాయి ఖో ఖో పోటీలకు టెక్నికల్ ఆఫీసర్ గా ఎంపికైన నారాయణపేట జిల్లా, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కర్ని పిఈటి, బి.రూపను, తెలంగాణ రాష్ట్ర ఖో ఖో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎన్ .కృష్ణమూర్తి, ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ఖో ఖో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి విలియం, బాలరాజ్, మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, నారాయణపేట జిల్లా, డి వై ఎస్ ఓ. వెంకటేష్ శెట్టి, వివిధ క్రీడా సంఘాల అధ్యక్ష కార్యదర్శులు బి.గోపాలం, తాన్ సింగ్, పి. నరసింహ గౌడ్, రఘు ప్రసన్న బట్ ,సత్య ఆంజనేయులు, మేస్త్రి ఆంజనేయులు, కావలి శ్రీహరి, పాఠశాల హెచ్ఎం రఘువీర్ నామోజీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, క్రీడాకారులు అభినందించారు.

### అండర్ -19 క్రికెట్ ప్రపంచ కప్ కు

## ఆరవెల్లి అవనీష్ రావు ఎంపికకావడం సంతోషకరం

గంభీరావుపేట డిసెంబర్ 14 వాయిస్ టుడే ప్రతినిధి : రాజన్న సిరిసిల్ల జిల్లా కు చెందిన అరవెల్లి అవనీష్ రావు అండర్ -19 ప్రపంచ కప్ కు ఎంపిక కావడం పట్ల గంభీరావుపేట మండల క్రికెట్ ప్రేమికులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఏ పని నైనా ఇష్టపడి కష్టపడితే ఫలితం ఉంటుందని అందుకు ఉదాహరణ ఆరవెల్లి అవనీష్ రావ్ అని కస్తూరి సాయి తేజ అన్నారు. అవనీష్ రావు ఎంపిక విషయము గంభీరావుపేట మండలంలోని దమ్మన్నపేట ఆదర్శ పాఠశాలకు చెందిన పలువురు విద్యార్థుల మధ్య "వాయిస్ టుడే" ప్రస్తావించగా కష్టపడితే ఫలితం దక్కుతుందని, ముఖ్యంగా రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన వారు అవనీష్ రావ్ కావడం చాలా సంతోషంగా ఉందని అభిప్రాయం వ్యక్తం చేశారు. అవనీష్ రావు రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం పోతుగల్ వాస్తవ్యుడు. దక్షిణాఫ్రికాలో జరిగే అండర్ -19 క్రికెట్ ప్రపంచ కప్ కు, ట్రై సిరీస్ లకు అవనీష్ రావు వికెట్ కీపర్ గా ఎంపికయ్యారు. అవనీష్ రావు కు అభినందనలు తెలిపిన వారిలో కస్తూరి సాయి తేజ, బోయన్నగారి రిశ్వంత్, ఆర్.అజయ్ కుమార్, పి. ప్రణయ్, ఎన్ నవీన్, కె. యజ్ఞేశ్వర్, జి అభిలాష్, తదితరులు ఉన్నారు.

ఇది ఇలా ఉండగా భారతీయ జనతా పార్టీ తెలంగాణ మాజీ అధ్యక్షుడు కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ హర్షం వ్యక్తం చేశారు.

సిరిసిల్ల కుర్రాడు ప్రపంచ వేదికపై తనదైన ముద్ర వేసుకున్నాడు. రాబోయే U-19 ప్రపంచ కప్ 2024 కోసం భారత జట్టుకు ఎంపికైనందుకు ఆరవెల్లి అవనీష్ రావుకు అభినందనలు అని తన ఫేస్బుక్ పేజీలో తెలియజేశారు.

### యదేచ్ఛగా మట్టి దందా

## తవ్వు కున్నోడికి తవ్వుకున్నంత

**చూసి చూడనట్టు వదిలేస్తున్న అధికార యంత్రాంగం**



వాయిస్ టుడే:డిసెంబర్ 14 మిర్యాలగూడ డివిజన్ ప్రతినిధి : వేములపల్లి మండల శివారులో గల తక్కెలపాడు తండా, సాగర్ ఎడమ కాలువ ఆయకట్టు దగ్గర మట్టి తవ్వకాలు పెద్ద జెసిబి లతో ప్రోక్లైన్ల ద్వారా అక్రమంగా మట్టిని తరలిస్తున్నారు మట్టి ట్రిప్పర్ కి ఐదు నుంచి 6000 వరకు ఉంటుంది, ట్రాక్టర్ కి దూరాన్ని బట్టి ధర ఉంటుంది ఈ మట్టిని మిర్యాలగూడ మండల పరిధిలో ఏర్పాటు చేసిన వెంచర్లకు గ్రామాల్లో కొత్తగా ఇల్లు కట్టుకునే వాళ్ళకి అక్రమంగా తరలిస్తున్నారు అధికారు ల నుండి ఎలాంటి అనుమతులు తీసుకోకుండా గుట్టు చప్పుడు కాకుండా త్రవ్వకాలు జరుపుతున్నారు దీని ద్వారా ప్రభుత్వ ఆదాయానికి భారీ గండి పడుతుంది. ప్రకృతి సంపద కనుమరుగవుతుంది ధ్వంసం అవుతున్న రహదారులు. మామూళ్ల మత్తులతో అధికారులు చర్యలు తీసుకోకపోవడంతో నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు ఎలా స్పందిస్తారో వెయిట్ చేయాల్సిందే. ఇకనైనా అక్రమ మట్టి రవాణా ఆపుతారేమో వేచి చూద్దాం.

## MLA గా ప్రమాణ స్వీకారం చేసిన అర్బన్ MLA దన్ పాల్ సూర్యనారాయణ



వాయిస్ టుడే: ఈ రోజు అసంబ్లీ లో అర్బన్ MLA దన్ పాల్ సూర్యనారాయణ ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది ఈ సందర్భంగా సూర్యనారాయణ గారు మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతూ అర్బన్ నియోజకవర్గం ప్రజల ఆశీర్వాదం తో నన్ను గెలిపించిన ప్రజలకు సేవ చేయడానికి సిద్ధంగా ఉన్నాను అన్నారు ఇచ్చిన హామీలను ప్రతి ఒకటి నెరవేరుస్తను అన్నారు నగర ప్రజల కు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యలు తీరుస్తాను అని చెప్పారు కేంద్రం లోని మోదీ ప్రభుత్వం ద్వారా నిధులు తీసుకొస్తా అని తెలిపారు రాష్ట్ర ప్రభుత్వం చేప్పిన 6గ్యారెంటీ పథకాలను అమలు చేయాలనీ కోరారు రాష్ట్ర ప్రభుత్వం పేదల కోసం బలహీన వర్గాల అభ్యునతి కోసం పని చేయాలనీ అన్నారు అర్బన్ ప్రజల గళం అసంబ్లీ లో వినిపించి వారి సమస్యలు తీర్చి వారికీ సేవకుడిగా ఉంటాను అని హామీ ఇచ్చారు.

### కామారెడ్డి లో భారీ అగ్నిప్రమాదం

## అయ్యప్ప షాపింగ్ మాల్ దగ్ధం...



కామారెడ్డి బ్యూరో డిసెంబర్ 14 (వాయిస్ టుడే) కామారెడ్డి జిల్లా కేంద్రంలోని బుధవారం అర్ధరాత్రి సమయం భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. సిరిసిల్ల రోడ్డు లోని అయ్యప్ప షాపింగ్ మాల్ లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయని, స్థానికులు ఆందోళనకు గురై పరుగులు తీశారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బందులు ఘటన స్థలానికి చేరుకొని మంటలు అదుపులోకి తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. జెసిపి సహాయంతో షాపింగ్ మాల్ షట్టర్లు తొలగించారు. గురువారం ఉదయం 7 గంటల వరకు మంటలు అదుపులోకి తీసుకురాగా మిగతా రెండు అంతస్తులు మంటలు అదుపులోకి తీసుకువచ్చేందుకు 5 ఫైర్ ఇంజన్లు హైదరాబాద్ నుండి బ్రోన్టో స్కై తీసుకువచ్చారు.

వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం

హైదరాబాద్
శుక్రవారం, 15 డిసెంబరు, 2023

# ధాన్యం కొనుగోలు ఏకవంతం చేయాలి

## అదనపు జిల్లా కలెక్టర్ రాంబాబు



భద్రాద్రి కొత్తగూడ వాయిస్ టుడే డిసెంబర్14 : ధాన్యం కొనుగోళ్ళు ప్రక్రియను వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ డాక్టర్ రాంబాబు తెలిపారు. గురువారం ముల్కలపల్లి, అన్నపురెడ్డి పల్లి, చంద్రుగొండ, చుంచుపల్లి మండలాల్లో ధాన్యం కొనుగోళ్ల కేంద్రాలను తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ధాన్యం కొనుగోళ్లకు160 కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యాన్ని ఎలాంటి జాప్యం లేకుండా కొనుగోలు చేయడంతో పాటు ఎప్పటికపుడు ఓపిఎంఎస్ ఆన్లైన్ చేయాలని చెప్పారు. కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని చెప్పారు.

కొనుగోలు చేసిన ధాన్యం కేటాయించిన బియ్యపు మిల్లులకు పంపాలని చెప్పారు. దిగుమతిలో జాప్యం లేకుండా వెంటనే చేయుటకు అవసరమైన హమాలీలను సిద్ధంగా ఉంచాలని చెప్పారు.

గన్ని సంచులు పరిశీలించి రైతులకు అందచేసిన వివరాలను రిజిస్టర్ లో నమోదులు చేయాలని చెప్పారు. రైతులు నాణ్యత పాటించాలని చెప్పారు.

# అయ్యప్ప స్వామి మహా పడి పూజ కార్యక్రమంలో కార్పొరేటర్ హమీద్ పటేల్

కొండాపూర్ : డివిజన్ పరిధిలోని ప్రేమ్ నగర్ బీ బ్లాకులో ఎనుముల వెంకటేష్ స్వామి, శ్యామల దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ అయ్యప్ప మహా పడి పూజ కార్యక్రమంలో కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ పాల్గొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి ఒక్కరికి ఆ అయ్యప్ప స్వామి కరుణ కటాక్షలు నిండుగా ఉండాలని, ఆ అయ్యప్ప స్వామిని ప్రార్థిస్తున్నానని ఈ సందర్భంగా కార్పొరేటర్ హమీద్ పటేల్ అన్నారు.

కార్పొరేటర్ హమీద్ పటేల్ తో బాటుగా రూప రెడ్డి, వెంకటేష్, శ్యామల, మంగమ్మ, డా. రమేష్, గిరి గౌడ్, రామ స్వామి గౌడ్, యాదగిరి, సత్యం గౌడ్, వెంకటేశ్వర్ల రెడ్డి, వెంకట్ రెడ్డి, లావణ్య, రాజా శేఖర్, మంగలి కృష్ణ, నరేష్, సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.



# లోకదాలత్ ద్వారా కేసులు పరిష్కారం చేసుకోవాలి : జూనియర్ సివిల్ జడ్జి



దుబ్బాక (వాయిస్ టుడే ప్రతినిధి) డిసెంబర్ 14, సిద్దిపేట జిల్లా దుబ్బాక పట్టణంలోని జూనియర్ సివిల్ జడ్జి ట. చందన పోలీసులతో సమావేశం నిర్వహించారు పోలీసులతో సమన్వయ సమావేశం నిర్వహించి జాతీయ లోకదాలత్ గురించి చర్చించారు లోకదాలత్ లో కేసులను పరిష్కరించుకోవాలని సూచించారు ఈ సమావేశంలో దుబ్బాక సిఐ మున్నూరు కృష్ణ .ఎస్సై గంగరాజు. భూ%శీ%పల్లి భువనేశ్వర్ తొగుట ఎస్సై లింగం మిరుదొడ్డి ఎస్ఐ నరేష్ లతో పాటు పలువురు పాల్గొన్నారు.

# విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలోనే చదవాలి : డిఈఓ శ్రీనివాస్



దుబ్బాక (వాయిస్ టుడే) ప్రతినిధి డిసెంబర్ 14 : విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలకు వెళ్లకుండా ప్రభుత్వ పాఠశాలలోనే చదివేందుకు ఉత్సాహం చూపాలని జిల్లా అధికారి శ్రీనివాస్ సూచించారు. ఎందుకు తల్లిదండ్రులు సైతం సహకరించాలని కోరారు. సిద్దిపేట జిల్లా దుబ్బాక మండల పరిధిలోని తిమ్మాపూర్ ప్రాథమిక పాఠశాలలను ఆయన ఆకస్మికంగా సందర్శించారు హెల్త్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు క్రీడా సామాగ్రిని ఆయన పంపిణీ చేశారు ఈ సందర్భంగా డిఇఓ మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులకు ప్రభుత్వం అన్ని వస్తువులు కల్పించడం సాధ్య పడనందున స్వచ్ఛంద సంస్థల వారు ముందుకు వచ్చి పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు ప్రైవేటు పాఠశాలలో అనేక ఫీజులు వసూలు చేసి మౌలిక వస్తువులు ఉండకుండా అనుభవం లేని వారితో విద్యాబోధన చేస్తారని అలాంటి పాఠశాలలకు వెళ్లకుండా ప్రభుత్వ పాఠశాలకు మాత్రమే వెళ్లి విద్యాబోధన చేసుకోవాలని విద్యార్థులకు ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో విద్యార్థులకు తమ ముత్యాలతో అలంకరించారు.

# బదిలీపై వెళ్తున్న ప్రధానోపాధ్యాయుడిని సన్మానించిన చైర్మన్ బక్కి వెంకటయ్య



దుబ్బాక, వాయిస్ టుడే ప్రతినిధి, డిసెంబర్ 14 : సిద్దిపేట జిల్లా అక్బర్ పేట భూంపల్లి మండలంలోని భూంపల్లి గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ప్రధానోపాధ్యాయునిగా పనిచేస్తున్న బదిలీపై చిన్నకోడూరు మండలానికి వెళ్తున్న సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థులతో కలసి ఆయనను శాలువాతో సన్మానించారు ప్రతి ఉపాధ్యాయునికైన ప్రభుత్వ ఉద్యోగుల కైనా బదిలీలు సర్వ సాధారణం అన్నారు.

# దుబ్బాక పట్టణానికి చెందిన పలువురిని నిమ్స్ ఆసుపత్రిలో పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే మాధవనేని రఘునందన్ రావు



దుబ్బాక (వాయిస్ టుడే) ప్రతినిధి డిసెంబర్ 14, సిద్దిపేట జిల్లా దుబ్బాక పట్టణానికి చెందిన జగ్గరి రాధ అనారోగ్యంతో హైదరాబాదులో నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొని దుబ్బాక మాజీ ఎమ్మెల్యే మాధవనేని రఘునందన్ రావు వారిని పరామర్శించారు వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను సూచించారు మాజీ ఎమ్మెల్యే రఘునందన్ రావు వెంట బిజెపి నాయకులు పలువురు ఉన్నారు.

# డిప్యూటీ సీఎంకు శుభాకాంక్షలు తెలిపిన టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు



(భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే డిసెంబర్ 14) రాష్ట్ర ఆర్థిక మంత్రిగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క బాధ్యతలు స్వీకరించారు. సచివాలయంలోని తన చాంబర్లో వేదపండితుల మంత్రోచ్ఛారణల మధ్య ఆయన బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీల అమలులో భాగంగా మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు కల్పిస్తున్న ఉచిత బస్సు ప్రయాణ రాయితీకి సంబంధి రూ.374 కోట్లు ఆర్టీసీకి విడుదల చేస్తూ తొలి సంతకం చేశారు. అదేవిధంగా రాజీవ్ ఆరోగ్య శ్రీ సాయాన్ని రూ.10 లక్షలకు పెంచుతూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి అనుగుణంగా రూ.298 కోట్లు వైద్య ఆరోగ్యశాఖకు, విద్యుత్ సబ్సిడీ రూ.996 కోట్లు, సమక్క సారక్క జాతర ఏర్పాట్ల కోసం రూ.75 కోట్లు, వివిధ శాఖల మంజూరుకు సిఫారసు చేసిన ఫైలుపై సంతకం చేశారు. ఈ సందర్భంగా ఆయన్ని కలిసిన టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు యాదవ్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ ఉపాధ్యక్షులు ఎండి కరీం పాషా,యువజన కాంగ్రెస్ నాయకులు సైదుబాబు,బొల్లం.ఉదయ్ కుమార్,సాయి ముఖేష్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ప్రజానాట్యమండలి కళాకారుడు గడ్డం అశోక్ ను సత్కరించిన సిపిఎం...



(భద్రాద్రి, వాయిస్ టుడే డిసెంబర్ 14) మాజీ ప్రజా నాట్య మండలి కళాకారులు గడ్డం అశోక్ ని కళా రంగంలో అందించిన విశిష్ట సేవలకు గాను ఎన్. ఎస్. ఎస్. 24 టివి వేల గొంతుకుల వేదిక "కాకతీయ మహానంది పురస్కారం అవార్డు"ను అందించిన సందర్భంగా సిపిఎం పార్టీ అశోక్ ను అభినందిస్తూ సత్కరించింది. ఈ సందర్భంగా సిపిఎం సీనియర్ నాయకులు జి.ఎస్ శంకర్రావు, పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామిలు మాట్లాడుతూ ప్రజానాట్యమండలిలో పనిచేస్తూ అశోక్ ప్రజా కళాకారుడిగా మంచి గుర్తింపు పొందారని అన్నారు. ప్రజా కళాకారుడు అశోక్ మరెన్నో అవార్డులు పొందాలని ఆకాంక్షించారు. ఈ అభినందన సత్కార కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి, ప్రజానాట్యమండలి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నాయకులు ఐ. వెంకటేశ్వరరావు (ఐ. వి), ప్రజానాట్యమండలి రాష్ట్ర కమిటీ సభ్యురాలు గౌతమి, పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు బి వెంకటరెడ్డి, వై వెంకట రామారావు, సభ్యులు విజయ్ కుమార్, లక్ష్మణ స్వామి తదితరులు పాల్గొన్నారు..

# మాచారెడ్డిలో సంచలన ఆరోపణలు చేసిన ఎంపిటిసి భర్త.. బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు రావుల ప్రభాకర్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 14 (వాయిస్ టుడే) ఒకే పార్టీకి సంబంధించిన నాయకులు పరస్పర వాదనలు చేసుకుంటూ వైస్ ఎంపీపీ జీడిపల్లి నరసింహారెడ్డి అక్రమంగా పేదోడి భూమిలో ఆక్రమించినట్టుగా ఆరోపణలు చేశారు? గజ్యా నాయక్ తండా చౌరస్తాలో గల భూమిలో, కోర్టులో కేసు లో వివాదంలో ఉన్నటువంటి భూమిలో నాలుగు షెటర్స్ వేశారాని ఆరోపిస్తున్నారు! కోట్ల విలువ చేసే భూమిని కబ్జా చేసినందుకు అతనిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని రావుల ప్రభాకర్ జిల్లా కలెక్టర్ ను మరియు తెలంగాణ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు.

# గ్రామీణ అభివృద్ధి ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ

(భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే డిసెంబర్ 14): గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం ఆధ్వర్యంలో భారతీయ స్టేట్ బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ వారు DRDA కొత్తగూడెం వారు నీళ్ళు సమీకరించిన అభ్యర్థులకు సెల్ ఫోన్ రిపేర్ & సర్వీసింగ్ లో 03.11.2023 నుండి 03.12.2023 వరకు కొత్తగూడెం లో ఉచిత శిక్షణ ఇవ్వడం జరిగింది. శిక్షణ పిదప జరిగిన పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన ట్రైనీస్ కి లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ కొత్తగూడెం, డైరెక్టర్ RSETI మరియు DRDA అధికారులు సర్టిఫికెట్లు మరియూ టూల్ కిట్‌లు అందించారు.

ఇ సందర్భంగా RSETI డైరెక్టర్ గారు మాట్లాడుతు, అర్హత గల అభ్యర్థులకి సొంతంగా యూనిట్ ఏర్పాటు చేస్కోవడానికి బ్యాంక్ లోన్ అందిస్తోంది అని చెప్పారు.

గ్రామీణ ప్రాంతాల పేద నిరుద్యోగులు అందరూ RSETI వారు అందించే ఉచిత శిక్షణ సేవల్ని వినయోగించాలి అని LDM గారు అన్నారు.

ప్రస్తుతం సెల్ ఫోన్ రిపేర్ లో శిక్షణ కోసం అభ్యర్థులని సమీకరించాం అని, అలాగే CCTV ఇన్‌స్టాలేషన్, నర్సరీ మేనేజ్‌మెంట్, డైరీ ఫార్మింగ్ లో శిక్షణ కోసం దరకస్తులు ఆహ్వానిస్తున్నట్టు DRDA అధికారులు తెలియజేసారు.

ఇతర వివరాల కోసం 7842295972 ఫోన్ నంబర్ లో సంప్రదించవలసిందిగా RSETI వారు తెలియజేసారు.

# ఉట్కూర్ పేట - కొడంగల్ ఎత్తిపోతల పూర్తి చేస్తాం

## సాగునీటి అధికారులతో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి భేటీ...

మక్తల్ డిసెంబర్ 13 వాయిస్ టుడే ప్రతినిధి: నారాయణపేట జిల్లాకే తలమానికంగా మారిన ఉట్కూర్ పేట–కొడంగల్ ఎత్తిపోతల పథకం ను పూర్తి చేసి జిల్లాకు పూర్తి స్థాయిలో సాగు నీటిని అందిస్తామని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి తెలిపారు. హైదరాబాద్ లోని సాగునీటి పారుదల శాఖ అధికారులను ఎమ్మెల్యేలు పర్నికా రెడ్డి, మధుసూదన్ రెడ్డి లతో కలిసి వాకిటి శ్రీహరి కలుసుకున్నారు. వీలైనంత త్వరగా 69 జీవో లో భాగంగా... ఉట్కూర్ పేట కొడంగల్ ఎత్తిపోతల పథకం పూర్తి చేస్తామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎత్తిపోతల పథకం హామీ ఇచ్చామని, సీఎం రేవంత్ రెడ్డి సైతం ప్రాజెక్టు అమలుకు పూర్తి గా సానుకూలంగా ఉన్నారని తెలిపారు. 69 జీవోతో మూడు నియోజకవర్గాల పరిధిలో సాగునీటి కొరత తీరుతుందని అన్నారు. త్వరలోనే పేట కొడంగల్ ఎత్తిపోతల పనులు ప్రారంభించి, సాధ్యమైనంత త్వరగా పూర్తి చేసి, రైతులను ఆదుకుంటామని చెప్పారు.



# ప్రజాధనం దుర్వినియోగం చేస్తున్నారని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎస్డిసికి వినతి పత్రం అందజేసిన గ్రామస్తులు

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి డిసెంబర్ 14 :రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం వరదవెల్లి గ్రామంలోని అనుబంధ గ్రామం అయిన రాజన్నపేటలోని ఇండ్లను మల్లి రెండవసారి గెజిట్ చేసి వాటికి ఎస్టిమేటివ్ చేయించి, ప్రజాధనం దుర్వినియోగం చేస్తున్నారని రాజన్న సిరిసిల్ల జిల్లా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎస్డిసికి వరద వెల్లి గ్రామస్తులు వినతి పత్రం అందించారు.




ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ: వరదవెల్లి గ్రామం ఎంఎంఆర్ లో (మధ్య మానేరు జలాశయం) మొత్తం ఇండ్లు ముంపునకు గురి కాగా ఇళ్లకు మరియు భూములకు నష్టపరిహారం ప్రభుత్వం ఇచ్చిందని కానీ కొందరు దళారులు వరదవెల్లి గ్రామానికి అనుబంధంగా ఉన్న రాజన్నపేటలో ఇండ్లకు గతంలో నష్టపరిహారము తీసుకొని ఇప్పుడు అదే ఇండ్లకు మల్లి నకిలీ రికార్డులు సృష్టించి, గెజిట్ చేయించి, మల్లి ప్రజాధనాన్ని తీసుకొనుటకు దళారులు అధికారులను మచ్చిక చేసుకుని, ప్రజా ధనాన్ని తీసుకొనుటకు ప్రయత్నిస్తున్నారని పేర్కొన్నారు. దాదాపు 15 ఇండ్లకు చెక్కులు కూడా తయారు చేయించినారని, ప్రజాదానాన్ని దుర్వినియోగం చేయకుండా కాపాడాల్సిందిగా అధికారులను కోరినట్లు తెలిపారు.

# మీసేవ సెంటర్ల ఆకస్మిక తనిఖీ

## కోదాడ రెవిన్యూ డివిజనల్ అధికారి సూర్యనారాయణ

మునగాల డిసెంబర్ 14 (వాయిస్ టుడే ) మునగాల మండల కేంద్రంలో కోదాడ రెవిన్యూ డివిజనల్ అధికారి సూర్యనారాయణ మండలంలోని మీసేవ సెంటర్లను ఆకస్మిక తనిఖీ చేశారు. వినియోగదారులకు మీ సేవలోని అన్ని రకాల సౌకర్యాలు అందుతున్నాయా లేదా అని పరిశీలన చేశారు మరియు ప్రభుత్వం నిర్ణయించిన ధరల పట్టిక ఆధారంగానే మీసేవ నిర్వాహకులు రుసుమును వసూలు చేయాలని అధిక మొత్తంలో వసూలు చేసిన మీ సేవ కేంద్రాలపై తగు చర్యలు తీసుకుంటారని అన్నారు .ఈ కార్యక్రమంలో మునగాల తాసిల్దార్, ఆర్ ఐ ,మరియు ఇతర రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



# కేసీఆర్ భద్రత కుదింపు.. ఎస్కార్ట్ వాహనం.. ఇంటిముందు సెంట్రీ

**పదేండ్ల సీఎంకు కేవలం 'వై' క్యాటగిరీ భద్రత?**

**నాయకుడికి కేవలం 'వై' క్యాటగిరీ భద్రత?**

**కేటీఆర్, హరీశ్, మాజీ మంత్రులకు 2+2**

**మాజీ ఎమ్మెల్యేల నుంచి గన్‌మెన్ వాపస్**

**భద్రత ముప్పులేదని పోలీసుశాఖ అంచనా**



హైదరాబాద్, డిసెంబర్ 14: బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు భద్రత కుదిస్తున్నట్టు రాష్ట్ర పోలీసుశాఖ తెలిపింది. కేటీఆర్, హరీశ్‌రావు సహా గెలిచిన మాజీ మంత్రులకు ఎమ్మెల్యేలకు కేటాయించే భద్రతనే ఇచ్చినట్టు తెలిసింది. మాజీ సీఎం, క్యాబినెట్ ర్యాంకు కలిగిన ప్రతిపక్ష నేతగా కేసీఆర్‌కు ప్రస్తుతం 'వై' క్యాటగిరీ భద్రతను కేటాయించినట్టు సమాచారం. థ్రెట్ పర్సప్షన్ రేట్(టీపీఆర్)కు అనుగుణంగా ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తున్నది. ఎమ్మెల్యేలుగా ఎన్నికైన మాజీ మంత్రులకు కూడా 2o2 భద్రతను కొనసాగిస్తారు. బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ నుంచి ఓడిపోయిన ఎమ్మెల్యేలందరికీ భద్రతను పూర్తిగా తీసివేశారు. ఇటీవల ప్రజాప్రతినిధుల భద్రతపై ఇంటెలిజెన్స్‌శాఖ సమీక్ష నిర్వహించి.. మాజీ ప్రజాప్రతినిధులు, మంత్రులకు ప్రాణహాని, ఇతరుల నుంచి ముప్పుగానీ లేదని అం చనాకు వచ్చి వారి భద్రత తొలగించింది. ఇంటెలిజెన్స్ సెక్యూరిటీ వింగ్ నుంచి గన్‌మెన్‌లను రీకాల్ చేశారు.

### ఎస్కార్ట్ వాహనం.. ఇంటిముందు సెంట్రీ

కేసీఆర్‌కు 'వై' క్యాటగిరీ భద్రత ఇచ్చినట్టు తెలిసింది. ఆయన వెంట నిత్యం నలుగురు భద్రతా సిబ్బంది, ఎస్కార్ట్, పైలట్ వాహనాలు ఉంటాయి. పదేండ్లు సీఎంగా చేసిన వ్యక్తికి 'నోన్ సోర్స్' నుంచి లేదా 'అన్‌నోన్ సోర్స్' నుంచి ప్రమాదం పొంచి ఉం డొచ్చు. కేసీఆర్ భద్రతపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. కేసీఆర్ ఇంటి ముందు ఓ సెంట్రీతో పా టు మరో ఇద్దరిని భద్రతగా ఉంచే అవకాశం ఉన్నది. మావోయిస్టులు గత ప్రభుత్వానికి వ్యతిరేకంగా, నేటి కీ పోస్టర్లు విడుదల చేస్తున్నా భద్రతను తగ్గించటం అనుమానాలను రేకెత్తిస్తున్నది. ప్రస్తుతం కేసీఆర్ తుంటి సర్జరీతో యశోద దవాఖానలో చికిత్స పొం దుతున్నారు. ఆరోగ్యం మెరుగైన వెంటనే ఎర్రవల్లిలోని వ్యవసాయ క్షేత్రానికి వెళ్లనున్నారు. ఆయన భద్రతపై ఇంటెలిజెన్స్ విభాగం మరోసారి పునరాలోచించాలనే డిమాండ్ వినిపిస్తున్నది. కేసీఆర్‌కు ఏ తరహా క్యాటగిరీ భద్రత కేటాయించారో ఇప్పటివరకు చెప్పలేదు.

### ప్రస్తుతం 2o2 మాత్రమే

ఐటీశాఖ మంత్రిగా ఉన్నప్పుడు ప్రపంచ దృష్టిని ఆకర్షించిన కేటీఆర్‌కు సైతం సాధారణ ఎమ్మెల్యేకు ఇచ్చిన భద్రతనే కేటాయించారు. హరీశ్‌రావుకూ 2o2 భద్రత ఇచ్చారు. ఓ సెలబ్రిటీగా, బీఆర్ఎస్ వ ర్కింగ్ ప్రెసిడెంట్‌గా కేటీఆర్‌కు ఎమ్మెల్యేలతో సమానంగా భద్రత ఇవ్వటంపై పార్టీశ్రేణుల్లో అసహనం వ్యక్తమవుతున్నది. గురువారం వరకు మాజీ మం త్రులకు 2o2 భద్రత ఉన్నదని, సాయంత్రం నుంచి వారిని కూడా వాపస్ తీసుకున్నారని తెలిసింది. మా జీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేల గన్‌మెన్లను వాపస్ తీసుకోవాలని జిల్లాల యంత్రాంగానికి అడిషనల్ డీజీ నుంచి ఆదేశాలు వెళ్లాయి. బీఆర్ఎస్ మాజీ మంత్రులు ప్రస్తుత ఎమ్మెల్యేల భద్రతపై ఐఎస్‌డ బ్యూ మరోసారి సమీక్షించనున్నట్టు తెలిసింది. ప్ర మాద ముప్పును అంచనా వేసి, భద్రత పెంచాలా? లేదా? అనేది నిర్ణయించనున్నారు. గెలిచిన ఎమ్మెల్యేలకు యథావిధిగా భద్రత కొనసాగనున్నది. బీజేపీ నుంచి రాజాసింగ్, ఎంఐఎం నుంచి అక్బరుద్దీన్ ఒవైసీకి భద్రతను కొనసాగిస్తారని సమాచారం.


# ఆదిలాబాద్ రిమ్స్‌లో అర్ధరాత్రి కలకలం

**వైద్య విద్యార్థులతో బయట వ్యక్తుల ఘర్షణ**

**పలువురు విద్యార్థులు, ఓ వ్యక్తికి గాయాలు**

**కలెక్టరేట్ ముందు వైద్య విద్యార్థుల ఆందోళన**

**అసిస్టెంట్ ప్రొఫెసర్ విధుల నుంచి తొలగింపు**




ఆదిలాబాద్, డిసెంబరు 14: ఆదిలాబాద్ రిమ్స్ కళాశాల ఆవరణలో బుధవారం అర్ధరాత్రి అలజడి రేగింది. బయటి వ్యక్తులు వచ్చి వైద్య విద్యార్థులను మందలించే ప్రయత్నం చేయగా.. మాటామాటా పెరిగి ఘర్షణకు దారితీసింది. బయటి వ్యక్తులు ఓ విద్యార్థిని కారుతో అర కిలోమీటరు దూరం ఈడ్చుకెళ్లారు. భరత్, కవిరాజు, నవీన్ అనే విద్యార్థులు గాయపడ్డారు. బయటి నుంచి వచ్చిన శివ అనే వ్యక్తి కూడా తీవ్రంగా గాయపడ్డాడు. అతన్ని మెరుగైన చికిత్సకు హైదరాబాద్ తరలించారు. బుధవారం సాయంత్రం వైద్య విద్యార్థుల దురుసు ప్రవర్తనపై రిమ్స్ డైరెక్టర్ రాథోడ్ జైసింగ్ హెచ్చరించారు. దీంతో పలువురు విద్యార్థులు, డైరెక్టర్ మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. అర్ధరాత్రి సమయంలో రిమ్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ క్రాంతికుమార్ తన స్నేహితులు వసీం, శివ, ఇతర వ్యక్తులతో కలిసి కారులో మెడికల్ కళాశాల బాయ్స్ హాస్టల్‌లోకి వెళ్లారు. డైరెక్టర్‌కు మద్దతుగా వైద్య విద్యార్థులను మందలించే ప్రయత్నం చేయగా వాగ్వాదం జరిగి ఘర్షణ చోటుచేసుకుంది. వైద్య విద్యార్థులు, ఇతర వ్యక్తులు ఒకరిపై మరొకరు కర్రలు, రాళ్లతో దాడి చేసుకున్నారు.

బయటి వ్యక్తులు వచ్చి దాడి చేయడాన్ని నిరసిస్తూ వైద్య విద్యార్థులు గురువారం కళాశాల ఎదుట ఆందోళన చేశారు. రిమ్స్ డైరెక్టర్, దాడికి పాల్పడిన వ్యక్తుల దిష్టిబొమ్మలను దహనం చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు బైఠాయించారు. తమపై దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. తమకు ప్రాణహాని ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. రిమ్స్ డైరెక్టర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ తమపై బయట వ్యక్తులతో దాడులు చేయించారని కలెక్టర్ రాహుల్‌రాజ్‌కు ఫిర్యాదు చేశారు. కలెక్టర్ వెంటనే స్పందించి అదనపు కలెక్టర్ శ్యామలదేవిని విచారణ అధికారిగా నియమించారు. పూర్తిస్థాయి విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో వైద్య విద్యార్థులు ఆందోళన విరమించారు. విద్యార్థులకు మద్దతుగా మాజీ మంత్రి జోగు రామన్న కూడా రోడ్డుపై బైఠాయించారు. బాధిత విద్యార్థి కవిరాజు ఫిర్యాదుపై ఆదిలాబాద్ టూ టౌన్ పోలీసులు ఏ1గా క్రాంతికుమార్, ఏ 2గా వసీం, ఏ 3గా శివ, ఏ 4గా రిమ్స్ డైరెక్టర్, ఇతర వ్యక్తులపై ఐపీసీ 337, 447, 307, ఆర్/డబ్ల్యు 34 సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. శివ అనే వ్యక్తి బీజేపీలో చురుకైన కార్యకర్తగా పనిచేస్తున్నట్లు తెలుస్తోంది.




### అసిస్టెంట్ ప్రొఫెసర్‌పై వేటు

వైద్య విద్యార్థులతో గొడవకు దిగి... బయటి వ్యక్తులతో దాడికి పాల్పడిన అసిస్టెంట్ ప్రొఫెసర్ క్రాంతికుమార్‌ను విధుల నుంచి తొలగిస్తున్నట్లు రిమ్స్ డైరెక్టర్ రాథోడ్ జైసింగ్ విలేకరుల సమావేశంలో వెల్లడించారు. కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపడతామని చెప్పారు.

# బండి సంజయ్‌కి ఎంపీ టికెట్ ఇవ్వొద్దు..

## కరీంనగర్‌లో బీజేపీ సీనియర్ల తిరుగుబాటు

**అహంకారమే ఆయన్ని ఓడించింది**

**మళ్లీ పోటీచేస్తానని తిరుగుతున్నడు**

**టికెట్ ఇవ్వొందంటూ తీర్మానం**

**త్వరలో అధిష్ఠానానికి ఫిర్యాదు**

కరీంనగర్, డిసెంబర్ 14: ఒంటెద్దు పోకడతో పార్టీని భ్రష్టుపట్టించిన బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్‌కి మరోసారి కరీంనగర్ ఎంపీ సీటు ఇవ్వొద్దని ఆ పార్టీ సీనియర్ నాయకులు అధిష్ఠానాన్ని కోరుతూ ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఆయన మరోసారి ఎంపీగా పోటీచేయడానికి సిద్ధమవుతున్నాడని, బండికి టికెట్ ఇస్తే సహకరించే ప్రశ్నే లేదంటున్నారు. బండికి వ్యతిరేకంగా గురువారం కరీంనగర్‌లోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాలులో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని 13 అసెంబ్లీ నియోజక వర్గాలకు చెందిన పలువురు సీనియర్ నాయకులు సమావేశమయ్యారు. బండి తన ఒంటెద్దు పోకడలతో రాష్ట్రం, జిల్లాలో పార్టీని సర్వనాశనం చేశారని, పార్టీలోని సీనియర్లకు



కనీస గౌరవం ఇవ్వడం లేదని సమావేశంలో సదరు నాయకులు మండిపడినట్టు సమాచారం.

అందుకే చాలామంది అసెం బ్లీ ఎన్నికల్లో ప్రచారానికి దూరంగా ఉండాల్సి వచ్చిందని, అసెంబ్లీ పోటీ సందర్భంగా కనీస సమాచారం ఇవ్వలేదని వారు మండిపడినట్టు తెలిసింది. ప్రధాని మోదీ పర్యటన సమయంలోనూ తమను ఆహ్వానించలేదని, ఈ తరహా వ్యవహారం వల్లే అనేక మంది సీనియర్ నాయకులు, కార్యకర్తలు పార్టీకి దూరమవుతున్నారని పేర్కొన్నట్టు సమాచారం. కరీంనగర్ స్థానాన్ని బీజేపీ గెలిచేదని, బండి శైలితోనే ఓడిందని ఆరోపించినట్టు తెలిసింది. రాష్ట్ర అధ్యక్ష పదవి నుంచి తొలగిస్తే తనకు అనుకూలంగా ఉన్నవారితో లాబీయింగ్ చేసి, సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేయించి ప్రధాన కార్యదర్శి పదవిని దక్కించుకున్నాడని విమర్శించినట్టు సమాచారం. బీజేపీ సీనియర్ నేతలు కిషన్‌రెడ్డి, మురళీధర్‌రావు, ఈటల, లక్ష్మణ్ వంటి నాయకులపైనా అసత్య ప్రచారాలు చేయిస్తున్నారని, దీనిపై అధిష్ఠానం చర్యలు తీసుకోకపోతే ముున్ముందు పార్టీ పూర్తిగా కనుమరుగయ్యే ప్రమాదం ఉన్నదని అభిప్రాయపడినట్టు తెలిసిం ది. సమావేశంలో సీనియర్ నాయకులు కాశిపేట లింగయ్య, గుజ్జుల రామకృష్ణారెడ్డి, సుగుణాకర్‌రావు, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



## గెలుపు ఓటములు సహజం..

**నేటి ఓటమి పాటాలు రేపటి గెలుపుకు బాటలు**

**పదవి ఉన్న లేకున్నా పార్టీ కోసం పని చేస్తున్న కార్యకర్తలకు అండగా ఉంటా: మాజీ ఎమ్మెల్యే బానోతు శంకర్ నాయక్...**

మహబూబాబాద్ 14 డిసెంబర్ వాయిస్ టుడే: గూడూరు మండల స్థాయి బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశం నేడు గూడూరు మండల కేంద్రంలోని భారస పార్టీ కార్యాలయంలో గురువారం నాడు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ పాల్గొని కార్యకర్తలతో కలిసి వారి అభిప్రాయాలను తెలుసుకోవడం జరిగింది.గ్రామాల వారీగా పార్టీ పరిస్థితి ఎలా ఉంది భవిష్యత్ కార్యాచరణ మొదలగు అంశాలపై చర్చ చేయడం జరిగింది.గ్రామ స్థాయి లీడర్స్ మాట్లాడుతూ ప్రజలు మార్పు కోరుకున్నారు అంతే తప్ప సీఎం కెసిఆర్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారు అని అన్నారు. మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ మాట్లాడుతూ ప్రజలకు ఎల్ల వేళలా అండగా ఉండాలని వారికి సంక్షేమ పలాలు ప్రభుత్వ హామీలు అమలు పట్ల నిరంతరం పర్యవేక్షణ చేయాలని ప్రజల పక్షాన ఉంటు భవిష్యత్ కార్యాచరణ చేయాలని, నేను ఎప్పుడు పార్టీ కార్యకర్తలకు అండగా అందుబాటులో ఉంటానని మహబూబాబాద్ నియోజకవర్గంలోనే ఉంటా అని ప్రతి కార్యకర్త ఎల్ల వేళలా తనను కలవవచ్చని అన్నారు.ఈ కార్యక్రమం లో పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



## మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించిన పెద్ది

నర్సంపేట(వాయిస్ టుడే): ఇటీవల అనారోగ్యంతో మరణించిన దుగ్గొండి గ్రామ పార్టీ అధ్యక్షులు కూస రాజు తల్లి కూస మల్లికాంబ మృతి పట్ల మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి సంతాపాన్ని వ్యక్తం చేస్తూ వారి దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొని నివాళులర్పించడం జరిగింది. అనంతరం మృతురాలి కుటుంబ సభ్యుల పట్ల తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. పెద్ది వెంట జెడ్పీ వైస్ చైర్మన్, మండల పార్టీ అధ్యక్షులు, సర్పంచ్, ఉప సర్పంచ్, పార్టీ ముఖ్య నాయకులు, ఇతర ప్రజాప్రతినిధులు తదితరులు ఉన్నారు.



## మృత దేహానికి పూలమాలవేసి నివాళి అర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

నర్సంపేట (వాయిస్ టుడే) నర్సంపేట మున్సిపాలిటీ 19వ వార్డుకు చెందిన కీ.శే కొలువుల రాంబాబు కొంతకాలంగా అనారోగ్యంతో ఉండి ఈరోజు మరణించగా వారి మృతదేహానికి పూలమాల లు వేసి ప్రగాడ సానుభూతి తెలియజేసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులుఈకార్యక్రమంలో 19వ వార్డు కౌన్సిలర్ పెండెం లక్ష్మీ రామానంద్, నర్సంపేట నియోజకవర్గం కన్వీనర్ తక్కలపల్లి రవీందర్రావు, నర్సంపేట పట్టణ అధ్యక్షులు బత్తిని రాజేందర్, మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య, కౌన్సిలర్ ఎలకంటి విజయకుమార్, మాజీ వైస్ ఎంపీపీ చింతల సాంబరెడ్డి, మాజీ ఎంపిటిసి కాటా ప్రభాకర్, మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్ర యాకుబ్ రెడ్డి, మాజీ వార్డ్ మెంబర్ పుల్లూరి రవి, మెరుగు సాంబయ్య, నర్సంపేట పట్టణ ప్రధాన కార్యదర్శి మాదాసి రవి, అధికార ప్రతినిధి గుంటి ప్రకాష్, నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షులు పంబి వంశీ, కొలువుల వెంకటేశ్వర్లు, దూడల సాంబయ్య,కార్యదర్శులు మోటం రవికుమార్, చిప్ప నాగ, గొర్రె నవిన్, 5వ డివిజన్ అధ్యక్షుడు పొన్నం నరసింహారెడ్డి, 8వ డివిజన్ అధ్యక్షుడు గిరగాని రమేష్, 14వ డివిజన్ అధ్యక్షుడు డిష్ బాబా, 23 డివిజన్ అధ్యక్షుడు పెద్దపల్లి శ్రీనివాస్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నర్సంపేట ఏసిపిని పరామర్శించిన తక్కలపల్లి రవీందర్ రావు

నర్సంపేట(వాయిస్ టుడే) నర్సంపేట ఏసిపి పుప్పాల తిరుమల్ తండ్రి కీ.శె. పుప్పాల నారాయణ అనారోగ్యంతో మరణించగా వారిని నేడు నర్సింహరావులపేట మండలం పెద్ద నాగారం గ్రామంలోని వారి స్వగృహనికి వెళ్లి ఏసిపి తిరుమల్ ని , వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ తక్కలపల్లి రవీందర్ రావు ఈ కార్యక్రమంలో నర్సంపేట మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బొబ్బల రమణారెడ్డి గారు , మహేశ్వరం సర్పంచ్ మాడుగుల నిరంజన్ రెడ్డి మరియు నాయకులు వడాల శ్రీనివాస్ రెడ్డి , పరిటాల నాగేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.





## ఇన్నేళ్లైనా అదే ప్రేమ..!

స్టార్ కథానాయికగా చిత్రపరిశ్రమలో కొనసాగాలంటే మంచి సినిమాలే కాదు ప్రేక్షకుల ఆదరణ, వారందించిన విజయమే కారణం అంటోంది అగ్రతార త్రిష. ఎంతమంది కొత్త కథానాయికలు వచ్చిన తన క్రేజ్ మాత్రం అలాగే ఉంది. తమిళ చిత్రం 'మౌనమ్ పెసియాదే'తో అభిమానులకు పరిచయమైన త్రిష సినీరంగంలోకి అడుగుపెట్టి 21ఏళ్లను విజయవంతంగా పూర్తి చేసుకుంది. గత కొన్నేళ్లుగా తమిళ పరిశ్రమకే అంకితమైనప్పటికీ మణిరత్నం తెరకెక్కించిన 'పొన్నియిన్ సెల్వన్' చిత్రాలతో పాన్ ఇండియా స్టార్‌గా ఎదిగి తన క్రేజ్‌ను మరింత రెట్టింపు చేసుకుంది. ఇటీవల 'లియో'తో సందడి చేసిన ఈమె ఇన్నేళ్లు విజయవంతంగా చిత్రపరిశ్రమలో తన కెరీర్‌ను కొనసాగించినందుకు కారణమైన అందరికీ సామాజిక మాధ్యమాల ద్వారా కృతజ్ఞతలు తెలిపింది. ఫొటోలను, వీడియోలను పంచుకుంది. 'నా జీవితాన్ని ఇంత అద్భుతంగా గడపడానికి కారణమైన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు. ముఖ్యంగా ప్రేక్షకులకు రుణపడి ఉంటాను. ఈరోజు ఈ స్థాయిలో ఉండటానికి మీరు చూపించిన ప్రేమే కారణం. నాకు సపోర్ట్‌గా నిలిచి, నా కష్టసుఖాల్లో తోడుగా ఉన్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు. నా తొలి సినిమా నుంచి ఇప్పటివరకూ అదే ప్రేమనందించి నా విజయంలో భాగమైన వ్యక్తులకు థాంక్యూ. మీ ఆదరణ, ప్రేమ ఎప్పటికీ అలాగే ఉంటుందని ఆశిస్తున్నాను' అని ఆనందంతో రాసుకొచ్చింది త్రిష.



## రానా... రాక్షస రాజా

'నేనే రాజు నేనే మంత్రి'తో విజయాన్ని సొంతం చేసుకున్నారు రానా దగ్గుబాటి - తేజ. ఈ కలయికలో 'రాక్షస రాజా' పేరుతో ఓ చిత్రం రూపొందుతోంది. రానా దగ్గుబాటి పుట్టినరోజు సందర్భంగా గురువారం ఈ సినిమాని అధికారికంగా ప్రకటించారు. పూజా కార్యక్రమాల్ని కూడా నిర్వహించినట్టు తెలుస్తోంది. "గ్యాంగ్‌స్టర్ డ్రామాగా ఈ చిత్రం రూపొందుతోంది. ఇదివరకు ఎప్పుడూ చూడని ఓ నేర ప్రపంచాన్ని తెరపై ఆవిష్కరిస్తున్నాం. కుటుంబ నేపథ్యంలో సాగే డ్రామా కూడా ఈ కథలో కీలకం. అంచనాలకి దీటుగా, రానా ఓ శక్తిమంతమైన పాత్రలో నటిస్తార"ని సినీ వర్గాలు తెలిపాయి.

## మనకు కొత్త కాదు కానీ..



ప్రేక్షకులు కోరుకునే హాస్యం... భావోద్వేగాల్ని మేళవించి 'జోరుగా హుషారుగా' చిత్రాన్ని తెరకెక్కించానని చెప్పారు అను ప్రసాద్. ఆయన దర్శకత్వంలో... విరాజ్ అశ్విన్ కథానాయకుడిగా 'జోరుగా హుషారుగా' చిత్రం తెరకెక్కింది. పూజిత పొన్నాడ కథానాయికగా నటించారు. శుక్రవారం ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకొస్తున్న సందర్భంగా గురువారం హైదరాబాద్‌లో విలేకర్లతో ముచ్చటించారు అనుప్రసాద్. "మధ్య తరగతి కుటుంబాల నుంచి వచ్చిన యువకులకి జీవితంలో ఎదురయ్యే అనుభవాలన్నీ మా చిత్రంలో ఉంటాయి. పల్లెటూరి నుంచి నగరానికి వచ్చిన సంతోష్ అనే ఓ యువకుడు, అతని కుటుంబం చుట్టూ సాగే కథతో చిత్రాన్ని తెరకెక్కించా. పల్లెటూరు, మధ్య తరగతి నేపథ్యాలు మనకు కొత్త కాకపోయినా.. ఇదివరకెప్పుడూ ఏ కథలోనూ స్పృశించని అంశాలు ఇందులో ఉంటాయి. కథ, పాత్రలతో ప్రయాణం చేస్తూ... అప్పటిదాకా భావోద్వేగానికి గురైన ప్రేక్షకులు, చివర్లో నవ్వుతూ థియేటర్ నుంచి బయటికొస్తారు. విరాజ్ అశ్విన్, పూజిత, సాయికుమార్ ఇతర నటులు చాలా బాగా నటించారు. 'గీత గోవిందం' సినిమా విజయ్ దేవరకొండకి ఎలాంటి ఇమేజ్‌ని తెచ్చిపెట్టిందో, విరాజ్ కెరీర్‌పై ఈ సినిమా అలా ఓ ప్రత్యేకమైన ముద్ర వేస్తుంద"ని చెప్పారు అనుప్రసాద్. తన ప్రయాణం గురించి మాట్లాడుతూ... "తూర్పు గోదావరి జిల్లాలోని పెద్దాపురం మాది.



## 'కన్నప్ప'లో ప్రీతి

మంచు విష్ణు సరసన మలయాళ భామ ప్రీతి ముకుందన్ నటించనున్నారు. 'కన్నప్ప' చిత్రం కోసం ఆమెని కథానాయికగా ఎంపిక చేసినట్టు చిత్రవర్గాలు గురువారం ఓ ప్రకటనలో తెలిపాయి. శివభక్తుడు కన్నప్ప జీవితం ఆధారంగా పాన్ ఇండియా స్థాయిలో రూపొందుతున్న చిత్రమిది. ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నారు. తన కలల చిత్రంగా మంచు విష్ణు స్వయంగా నిర్మిస్తున్నారు. వివిధ భాషలకి చెందిన పలువురు అగ్ర నటులు ఇందులో కీలక పాత్రలు పోషిస్తున్నారు. పలువురు కథానాయికలతో ఆడిషన్స్ నిర్వహించాక భరతనాట్యంలో నిష్ణాతురాలైన ప్రీతిని ఎంపిక చేసినట్టు సినీ వర్గాలు తెలిపాయి. పోరాట ఘట్టాలతోపాటు, నృత్య నైపుణ్యంతో ప్రేక్షకుల్ని కనువిందు చేసే పాత్రలో ప్రీతి కనిపిస్తుందని, ఈ పాత్రకి తగిన నటి అని దర్శకుడు చెప్పారు.

## భయపెట్టే నిశ్శబ్దం



'వైశాలి' లాంటి విజయం తర్వాత హీరో ఆది పినిశెట్టి, దర్శకుడు అరివళగన్ కలయికలో వస్తున్న రెండో చిత్రం 'శబ్దం'. 7జి శివ నిర్మాత. లక్ష్మీ మేనన్, సిమ్రాన్, లైలా కీలక పాత్రలు పోషిస్తున్నారు. గురువారం ఆది పుట్టినరోజు సందర్భంగా ఈ సినిమా ఫస్ట్ లుక్‌ను తమిళంలో విజయ్ సేతుపతి, తెలుగులో నాని సామాజిక మాధ్యమాల ద్వారా విడుదల చేశారు. 'ఈ భయంకరమైన నిశ్శబ్దంలో..ప్రపంచంలోని భయాన్ని భయపెట్టేలా ప్రతిధ్వనిస్తోంది ఈ శబ్దం ఫస్ట్‌లుక్. ప్రతిధ్వనిని అనుభూతి చెందడానికి మిమ్మల్ని మీరు సిద్ధం చేసుకోండి' అంటూ వ్యాఖ్యల్ని జోడించారు. ఈ చిత్రం ఆత్మల వల్ల జరిగే సంఘటనల చుట్టూ తిరుగుతుందని, ఆత్మల గురించి పరిశోధించే అధికారిగా ఆది కనిపించనున్నారని సన్నిహిత వర్గాలు తెలిపాయి. 'ఆ ప్రచార చిత్రంలో ఆది తన చుట్టూ ఉన్న శబ్దాలను రికార్డు చేస్తూ కనిపించారు. 'ఇదొక సూపర్ నేచరల్ క్రైమ్ థ్రిల్లర్ కథతో రూపొందుతోంది. దీంట్లో శబ్దానికి సంబంధించి ప్రత్యేక సన్నివేశాలున్నాయి. అందుకే ప్రత్యేకమైన సౌండ్ ఎఫెక్ట్స్‌తో ఆర్.ఆర్ చేయడానికి తమన్ హంగేరీకి వెళ్లేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ సినిమాని ముంబయి, మున్నార్, చెన్నై తదితర ప్రదేశాల్లో చిత్రీకరించాం. ఇంటర్వెల్ సీక్వెన్స్ కోసం రూ.2కోట్ల బడ్జెట్‌తో 120ఏళ్ల నాటి లైబ్రరీ సెట్‌ను నిర్మించాం' అని చిత్ర బృందం తెలిపింది. ఈ సినిమాకి కూర్పు: సాబు జెసెఫ్, ఛాయాగ్రహణం: అరుణ్ బత్మనాభన్.

## శ్రీలీల..నీ నుంచి స్ఫూర్తి పొందా

నాని - మృణాల్ ఠాకూర్ నటించిన ఫీల్‌గుడ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'హాయ్ నాన్న' . శౌర్యువ్ దర్శకత్వం వహించిన ఈసినిమా ప్రస్తుతం బాక్సాఫీస్ వద్ద మంచి కలెక్షన్స్‌తో రాణిస్తోంది. తాజాగా ఈ సినిమాపై తన అభిప్రాయాన్ని తెలియజేశారు నటి శ్రీలీల. ఎన్నో భావోద్వేగాలతో కూడుకున్న ఈ సినిమా తనకెంతో నచ్చిందని అన్నారు. "హాయ్ నాన్న' ఇదొక ఎమోషనల్ కథా చిత్రం. నాని.. ఈ కథతో మీరు ఎప్పటిలాగానే మా మనసుని తాకారు. మృణాల్ నటన, ఆమె లుక్స్ మా హృదయాన్ని దోచుకున్నాయి. ఇక, బేబీ కియారా అయితే క్యూట్‌గా ఉంది. స్క్రీన్‌పై తనని చూసిన ప్రతి ఒక్కరూ కిడ్నాప్ చేసేయాలనుకున్నారు. కంగ్రాట్స్ శౌర్యువ్. సినిమా అద్భుతంగా తీర్చిదిద్దారు" అని శ్రీలీల ట్వీట్ చేశారు. దీనిపై మృణాల్ స్పందించారు. "థ్యాంక్యూ సో మచ్ మై స్వీట్ హార్ట్. నీకు ఈసినిమా నచ్చినందుకు నేను సంతోషిస్తున్నా. నీ నుంచి నేను ఎంతో స్ఫూర్తి పొందా. ఓ వైపు చదువుకుంటూ మరోవైపు వర్క్ చేయడం అంత సులభమైన విషయం కాదు. అందుకు నీ విషయంలో నేనెంతో గర్వపడుతున్నా" అని రిప్లై ఇచ్చారు. దీనిపై శ్రీలీల స్పందిస్తూ.. "మీ మాటలు నాకెంతో విలువైనవి. నాకు ఆనందాన్ని అందించాయి" అని అన్నారు. ప్రస్తుతం వీరిద్దరి మధ్య జరిగిన ఈ సంభాషణలు నెటిజన్ల దృష్టిని ఆకర్షిస్తున్నాయి. గతేడాది విడుదలైన 'ధమాకా', 'సీతారామం'తో టాలీవుడ్‌లో క్రేజ్ సొంతం చేసుకున్నారు నటీమణులు శ్రీలీల, మృణాల్ ఠాకూర్. ఒకరేమో వరుస సినిమాలు చేస్తుంటే.. మరొకరేమో ఫీల్‌గుడ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్స్‌తో ప్రేక్షకులకు వినోదం అందిస్తున్నారు. తాజాగా వీరిద్దరి చిత్రాలు బాక్సాఫీస్ వద్ద పోటీ పడ్డాయి. మృణాల్ నటించిన 'హాయ్ నాన్న' విడుదలైన మరుసటి రోజు శ్రీలీల నటించిన 'ఎక్స్‌ట్రా ఆర్డినరీ మ్యాన్' ప్రేక్షకుల ముందుకు వచ్చింది. 'ఎక్స్‌ట్రా ఆర్డినరీ మ్యాన్' మిశ్రమ స్పందనలకు పరిమితం కాగా, 'హాయ్ నాన్న' హిట్ అందుకుంది.






## థ్రిల్ చేసే టెనెంట్



'పొలిమేర-2' చిత్రంతో మంచి విజయాన్ని అందుకున్నారు నటుడు సత్యం రాజేశ్. ఇప్పుడాయన హీరోగా వై.యుగంధర్ తెరకెక్కించిన చిత్రం 'టెనెంట్'. ఎమ్. చంద్రశేఖర్ రెడ్డి నిర్మాత. మేఘా చౌదరి కథానాయిక. ఈ చిత్ర ట్రైలర్‌ను నిర్మాత సాహు గారపాటి, దర్శకుడు శివ నిర్వాణ, హీరో సుడిగాలి సుధీర్ హైదరాబాద్‌లో ఇటీవల విడుదల చేశారు. ఈ సందర్భంగా శివ నిర్వాణ మాట్లాడుతూ.. "ట్రైలర్ బాగుంది. ఆద్యంతం ఆసక్తి రేకెత్తించేలా ఉంది. కచ్చితంగా సినిమా విజయం సాధిస్తుందనే నమ్మకం ఉంది" అన్నారు. "ఈ చిత్రాన్ని అనుకున్న బడ్జెట్‌లో చాలా తక్కువ రోజుల్లో పూర్తి చేశాం" అన్నారు దర్శకుడు యుగంధర్. హీరో సత్యం రాజేశ్ మాట్లాడుతూ.. "ఈ కథలో అన్ని రకాల భావోద్వేగాలున్నాయి. ప్రేక్షకుల్ని సీటు అంచున కూర్చోబెట్టే థ్రిల్లర్‌లా ఉంటుంది. దర్శకుడు ఎంతో ప్రతిభతో ఈ చిత్రం తెరకెక్కించార"న్నారు. ఈ కార్యక్రమంలో సాహిత్య సాగర్, జమీన్ జామ్, భరత్ కాంత్, చందన తదితరులు పాల్గొన్నారు.